నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 22, మార్చి 2026 | 16 పేజీలు






### నల్గొండ నియోజకవర్గాన్ని

# సస్యశ్యామలం చేస్తా..

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో ప్రతి ఎకరానికి సాగునీరు

ద్విచక్ర వాహనం నడుపుతూ రైతులను ఆప్యాయంగా పలకరిస్తూ

అప్పాజీపేటలో సాగునీటి కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి

పిల్ల కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

నల్గొండ రూరల్ మార్చి 21, ప్రభాతవార్త: బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా నల్లగొండ నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మండలంలోని అప్పాజీపేట గ్రామంలో శనివారం ద్విచక్ర వాహనం నడుపుతూ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి వచ్చే సాగునీటి కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

2లో

### స్టాఫ్ నర్స్ ఉద్యోగాల పేరుతో

# భారీ మోసం

ఉద్యోగాలు ఇప్పిస్తానని, ట్రాన్స్ఫర్‌లు చేయిస్తానని నమ్మించి. రూ.1.85 కోట్ల వరకు వసూలు

ప్రధాన నిందితుడు రఘురాం అరెస్ట్

60 మందికి పైగా బాధితుల నుంచి వసూళ్లు

14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

వచ్చిన డబ్బుతో ప్లాట్, కారు కొనుగోలు

2లో



సూర్యాపేట బ్యూరో, మార్చి 21 (ప్రభాత వార్త) : స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి సుమారు రూ.1.85 కోట్లు వసూలు చేసిన మోసగాడిని సూర్యాపేట పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. సూర్యాపేట జిల్లా,మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన దుగ్యాల రఘురాం ను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, గౌరవ సూర్యాపేట 1వ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం..



# చాన్స్ కొట్టేదెవరో?

## కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు కసరత్తు

- ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ
- ఏప్రిల్ 16 లోపు ఎంపిక ప్రక్రియ పూర్తికి చర్యలు
- ఓటింగ్ ద్వారా ఎంపిక
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 17 మున్సిపాలిటీలు, నల్లగొండ నగర కార్పొరేషన్ లకు కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

2 లో

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 17 మున్సిపాలిటీలు, నల్లగొండ నగర కార్పొరేషన్ లకు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ మేరకు పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేయడంతో కమిషనర్లు కోఆప్షన్ సభ్యుల ఎన్నికపై దృష్టి సారించారు. ఏప్రిల్ 16 లోపు ఎన్నిక ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జనవరి 28న మున్సిపల్ ఎన్నికల ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరిగింది. అదే నెల 13న ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటించారు. ఫలితాలు వెల్లడించి 35 రోజులు దాటింది. మున్సిపల్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రెండు మాసాల లోపు కోఆప్షన్ సభ్యుల ఎన్నిక చేయాల్సి ఉంటుంది.



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: జిల్లాలో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ పూర్తిగా గాడి తప్పుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. సిబ్బంది కొరత తీవ్ర రూపం దాల్చడంతో టీచర్లు ఆయాల పనులు, ఆయాలు టీచర్ల బాధ్యతలు చేపట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒకే వ్యక్తిపై బోధన నుంచి పిల్లల సంరక్షణ, పోషకాహార పంపిణీ వరకు అన్ని పనులు పడటంతో కేంద్రాల పనితీరు క్షీణిస్తోంది. చిన్నారుల సంరక్షణకు కీలకమైన అంగన్వాడి కేంద్రాల్లో కనీస సిబ్బంది లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పిల్లలకు సమయానికి పోషకాహారం అందకపోవడం, ప్రీస్కూల్ విద్య అంతరాయం కలగడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.

2లో

# టీచర్లే ఆయాలు.. ఆయాలే టీచర్లు!

అంగన్వాడి కేంద్రాల్లో సిబ్బంది కొరగాడి.. తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం

ఐసిడిఎస్ శాఖలో 324 సిబ్బంది ఖాళీలు.. చిన్నారుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం

## ప్రభుత్వ విప్‌గా వేముల వీరేశం

నకిరేకల్‌కు 17 ఏళ్ల తర్వాత గుర్తింపు,

నాయకత్వానికి లభించిన గౌరవం

నియోజకవర్గంలో సంబురాలు..

వేములకు శుభాకాంక్షలు

2 లో



## నల్గొండ నియోజకవర్గాన్ని
# సస్యశ్యామలం చేస్తా

**బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో ప్రతి ఎకరానికి సాగునీరు**

**ద్విచక్ర వాహనం నడుపుతూ రైతులను ఆప్యాయంగా పలకరిస్తూ**

**అప్పాజీపేటలో సాగునీటి కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి**

**పిల్ల కాలువల నిర్మాణానికి శంకుస్థాపన**

**నల్గొండ రూరల్ మార్చి 21, ప్రభాతవార్త:** బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా నల్లగొండ నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మండలంలోని అప్పాజీపేట గ్రామంలో శనివారం ద్విచక్ర వాహనం నడుపుతూ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి వచ్చే సాగునీటి కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కొండపాక గూడెం నుంచి అప్పాజీపేట వరకు నూతనంగా ఏర్పాటు చేసే పిల్ల కాలువ నిర్మాణ పనులకు అప్పాజీపేటలో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బ్రాహ్మణ వెలంల ప్రాజెక్టు మంచి కాలువల ద్వారా నల్గొండ నియోజకవర్గంలోని చెరువులన్నింటిని నింపి ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం జరుగుతుందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే తన ధ్యేయమని తెలిపారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నియోజకవర్గ ప్రజలకు వరం లాంటిదని, ఈ ప్రాజెక్టు నుంచి వచ్చే కాలువ నీటి ద్వారా రైతులందరిలో సంతోషం వెల్లువిరుస్తుందని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గం తనకు గుండెకాయ లాంటిదని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతానని, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు తో భూగర్భ జాలాలు పెరగడంతో పాటు కాలుల ద్వారా గ్రామంలో ప్రతి చెరువును నింపడం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం మరింత పెరుగుతుందని, రైతు సంక్షేమం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, అప్పాజీపేట గ్రామంలో పిల్ల కాలువ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో అశోక్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గంగుల అండాలు సైదులు, ఇరిగేషన్ ఈఈ సతీష్ చంద్ర, డిఈ పిచ్చయ్య, ఏఈ నవీన్ కుమార్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జడ్పిటిసిలు పాశం, రాంరెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, అప్పాజీపేట మాజీ సర్పంచ్ గంగుల సైదులు, ఉప సర్పంచ్ పోలే సతీష్, రాపర్తి సతీష్, అయితగోని శేఖర్, కట్ట అంజయ్య, కాసర్ల బిక్షపతి, గంగుల నరేందర్, నందిపాటి అశోక్, ఐతరాజు గణేష్, కాసర్ల సురేందర్ రెడ్డి, జాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## స్టాఫ్ నర్స్ ఉద్యోగాల పేరుతో భారీ మోసం

**ఉద్యోగాలు ఇప్పిస్తానని, ట్రాన్స్ఫర్‌లు చేయిస్తానని నమ్మించి.**

**రూ.1.85 కోట్ల వరకు వసూలు.**

**ప్రధాన నిందితుడు రఘురాం అరెస్ట్.**

**60 మందికి పైగా బాధితుల నుంచి వసూళ్లు.**

**14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు.**

**వచ్చిన డబ్బుతో ప్లాట్, కారు కొనుగోలు.**

**సూర్యాపేట బ్యూరో, మార్చి 21 (ప్రభాత వార్త) :** స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి సుమారు రూ.1.85 కోట్లు వసూలు చేసిన మోసగాడిని సూర్యాపేట పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. సూర్యాపేట జిల్లా,మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన దుగ్యాల రఘురాం ను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, గౌరవ సూర్యాపేట 1వ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. రఘురాం తాను క్రీడా ఈవెంట్లు నిర్వహిస్తానని, పెద్ద పెద్ద నాయకులతో పరిచయాలు ఉన్నాయని చెప్పి బాధితులతో సాన్నిహిత్యం పెంచుకున్నాడు. అనంతరం హైదరాబాద్ లోని హెల్త్ డిపార్ట్ మెంట్ లో పని చేస్తున్న వాణి అనే మహిళ సహకారంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి మోసాలకు పాల్పడుతున్నాడు. సూర్యాపేట జమ్మిగడ్డ ప్రాంతానికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు మేరకు, ప్రస్తుతం హైదరాబాద్‌లో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తుండగా, ఆమెను సూర్యాపేటకు బదిలీ చేయిస్తామని చెప్పి రఘురాం రూ.20 లక్షలు వసూలు చేశాడు. ఆమె ద్వారా మరికొంతమందికి పరిచయం ఏర్పరచుకుని, నకిలీ నియామక పత్రాలు చూపిస్తూ సుమారు 60 మంది నుంచి సుమారు రూ. 2 కోట్లు వరకు డబ్బులు దండుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇద్దరిపై కేసు నమోదు కాగా, ప్రధాన నిందితుడు రఘురాంను అతని స్వగ్రామంలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి నకిలీ జాబ్ సర్టిఫికెట్లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మోసపూరితంగా వసూలు చేసిన డబ్బుతో రూ.30 లక్షల విలువైన ప్లాట్, మరో రూ.30 లక్షల విలువైన కారు కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. మరో నిందితురాలు వాణి పరారీలో ఉండగా, ఆమె కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.



## టీచర్లే ఆయాలు.. ఆయాలే టీచర్లు!

**అంగన్వాడి కేంద్రాల్లో సిబ్బంది కొరగాడి**

**తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం**

**ఐసిడిఎస్ శాఖలో 324 సిబ్బంది ఖాళీలు**

**చిన్నారుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** జిల్లాలో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ పూర్తిగా గాడి తప్పుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. సిబ్బంది కొరత తీవ్రరూపం దాల్చడంతో టీచర్లు ఆయాల పనులు, ఆయాలు టీచర్ల బాధ్యతలు చేపట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒకే వ్యక్తిపై బోధన నుంచి పిల్లల సంరక్షణ, పోషకాహార పంపిణీ వరకు అన్ని పనులు పడటంతో కేంద్రాల పనితీరు క్షీణిస్తోంది. చిన్నారుల సంరక్షణకు కీలకమైన అంగన్వాడి కేంద్రాల్లో కనీస సిబ్బంది లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పిల్లలకు సమయానికి పోషకాహారం అందకపోవడం, ప్రీస్కూల్ విద్య అంతరాయం కలగడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీనివల్ల చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఐసిడిఎస్ శాఖలో మొత్తం 324 పోస్టులు ఖాళీగా ఉండటం పరిస్థితిని మరింత విషమం చేస్తోంది. నాలుగు ప్రాజెక్టుల పరిధిలో పెద్ద ఎత్తున టీచర్, ఆయా పోస్టులు భర్తీ కాకపోవడంతో అనేక కేంద్రాలు సగం సిబ్బందితోనే నడుస్తున్నాయి. రామన్నపేట ప్రాజెక్టులో 279 కేంద్రాలు ఉండగా 97 ఆయాలు, 16 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మోత్కూర్ ప్రాజెక్టులో 136 కేంద్రాల్లో 63 ఆయాలు, 32 టీచర్ పోస్టులు, భువనగిరి ప్రాజెక్టులో 267 కేంద్రాల్లో 50 ఆయాలు, 4 టీచర్ పోస్టులు, ఆలేరు ప్రాజెక్టులో 219 కేంద్రాల్లో 56 ఆయాలు, 6 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీల వల్ల కేంద్రాల నిర్వహణపై తీవ్ర ప్రభావం పడుతోంది. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన పోషణ సేవలు కూడా దెబ్బతింటున్నాయి. బరువు కొలతలు, ఆరోగ్య పరీక్షలు, పోషణ సలహాలు వంటి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించలేకపోతున్నారు. సిబ్బంది కొరతతో రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ నమోదు పనులు కూడా ఆలస్యమవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు సరైన సంరక్షణ, విద్య అందకపోతే వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల తల్లిదండ్రులు పిల్లలను కేంద్రాలకు పంపడంపై వెనుకడుగు వేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీలను భర్తీ చేసి, అంగన్వాడి వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రజలు, నిపుణులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే చిన్నారుల భవిష్యత్తు మరింత ప్రమాదంలో పడే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

## ప్రభుత్వ విప్‌గా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్‌కు 17 ఏళ్ల తర్వాత గుర్తింపు,**

**నాయకత్వానికి లభించిన గౌరవం**

**నియోజకవర్గంలో సంబురాలు.. వేములకు శుభాకాంక్షలు**

**నకిరేకల్. ప్రభాతవార్త. మార్చి 21** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను తెలంగాణ ప్రభుత్వ విప్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబురాలు జరుపుకుంటున్నారు. దాదాపు 17 ఏళ్ల తర్వాత నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గానికి అధికారిక హోదా దక్కడం స్థానికంగా ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. నకిరేకల్ నియోజకవర్గ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు మంత్రి పదవి లభించకపోయినా, ఈ విప్ హోదాతో నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు వచ్చినట్లైంది. దీని ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నకిరేకల్ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే సీపీఎం సీనియర్ నేత నర్రా రాఘవరెడ్డి ఆరు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి శాసనసభలో పార్టీ ఉపనేతగా కీలక బాధ్యతలు చేపట్టారు. అనంతరం నోముల నర్సింహయ్య శాసనసభ పక్షనేతగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలపై గళమెత్తి రెండు తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందారు. 2009 వరకు అసెంబ్లీ ఫ్లోర్ లీడర్‌గా కొనసాగుతూ తనదైన ముద్ర వేశారు. 2009 నుంచి ఇప్పటివరకు జరిగిన నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో రెండుసార్లు వేముల వీరేశం, రెండుసార్లు చిరుమర్తి లింగయ్య ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఎస్సీ రిజర్వు స్థానం నుంచి రెండుసార్లు విజయం సాధించిన సీనియార్టీ, పార్టీ పట్ల విధేయత కారణంగానే వీరేశానికి ప్రభుత్వ విప్ పదవి వరించినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. అదేవిధంగా రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పించాలనే ఉద్దేశంతోనే హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మూడు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి రెండుసార్లు విజయం సాధించిన అనుభవం కూడా వీరేశానికి అనుకూలంగా మారింది. ఈ నియామకంతో నల్గొండ జిల్లాకు మరో కీలక హోదా లభించగా, నకిరేకల్ నియోజకవర్గానికి రాజకీయంగా మరింత గుర్తింపు పెరిగినట్లయింది. రాబోయే రోజుల్లో ఈ హోదా ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి మరింత వేగం చేకూరుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

## కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు కసరత్తు

**ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ**

**ఏప్రిల్ 16 లోపు ఎంపిక ప్రక్రియ పూర్తికి చర్యలు**

**ఓటింగ్ ద్వారా ఎంపిక**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 17 మున్సిపాలిటీలు,**

**నల్లగొండ నగర కార్పొరేషన్ లకు కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 17 మున్సిపాలిటీలు, నల్లగొండ నగర కార్పొరేషన్ లకు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ మేరకు పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేయడంతో కమిషనర్లు కోఆప్షన్ సభ్యుల ఎన్నికపై దృష్టి సారించారు. ఏప్రిల్ 16 లోపు ఎన్నిక ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జనవరి 28న మున్సిపల్ ఎన్నికల ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరిగింది. అదే నెల 13న ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటించారు. ఫలితాలు వెల్లడించి 35 రోజులు దాటింది. మున్సిపల్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రెండు మాసాల లోపు కోఆప్షన్ సభ్యుల ఎన్నిక చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే నెల రోజులు గడవడంతో పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసి కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలలో 20 మంది కోఆప్షన్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. నల్లగొండ జిల్లాలోని ఏడు మున్సిపాలిటీల పరిధిలో 28 మంది కోఆప్షన్ సభ్యులను యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలలో 24 మంది కోఆప్షన్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. వీరు ఎన్నికకు ఆయా మున్సిపాలిటీలలో కమిషనర్లు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. సభ్యుల ఎంపికకు ప్రత్యేక ప్రకటన జారీచేస్తారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు కూడా నిర్వహిస్తారు. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యే వారు మున్సిపల్, కార్పొరేషన్ పై అవగాహన ఉండాలి. ప్రజాసేవ, విద్య వైద్య, ఇంజనీరింగ్, న్యాయ సామాజిక సేవ తదితర వాటిపై అనుభవం కలిగి ఉండాలి. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక కావాలనుకున్న వారి పేర్లు ముందుగా ప్రతిపాదించాలి. ఓటింగ్ ద్వారా ఎంపిక చేస్తారు. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన అనంతరము అధికారికంగా ధ్రువీకరిస్తారు. కో ఆప్షన్ సభ్యులు కౌన్సిల్ సమావేశాలకు హాజరు కావచ్చు. అభిప్రాయాలను తెలుపవచ్చు కానీ ఓటింగ్లో పాల్గొనే అవకాశం లేదు. పాలకవర్గం పదవీకాలం ఉన్నంతవరకు కొనసాగవచ్చు. పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేయడంతో కమిషనర్లు ఆయా మున్సిపాలిటీలలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు సన్నాహాలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు నేటి వరకు ఖర్చు వివరాలు తెలపలేదు. 2019 మున్సిపల్ చట్టం ప్రకారం ఫలితాలు ప్రకటించినప్పటి నుంచి 45 రోజులలోపు ఖర్చుల లెక్కలను అధికారులకు సమర్పించాలి. ఇప్పటికే 35 రోజులు దాటింది. సమయం దగ్గర పడుతుండడంతో అధికారులు ఖర్చుల వివరాలు తెలపాలని ఆదేశించారు. ఈనెల 30 లోపు ఖర్చుల పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించకపోతే గెలుపొందిన వారు పదవిని కోల్పోతారు. ఖర్చుల వివరాలను సమర్పించకపోతే ఓటమి పాలైన వారు మూడు సంవత్సరాల పాటు ఏ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 396 వార్డులకు 1,799 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఇందులో కొంతమంది మాత్రమే ఖర్చుల వివరాలను సమర్పించారు. మిగిలిన వారు ఈనెల 30 లోపు సమర్పించాల్సి ఉంటుంది. ప్రచార సమయంలో ఉపయోగించిన వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, ప్రకటనలు, వాహనాల అద్దెలు, మైకులు, టెంట్లు తదితర ఖర్చులను ప్రత్యేక ఖాతా ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. వీటికి సంబంధించి ఖర్చుల వివరాలన్నీ ఈనెల 30 లోపు సమర్పించాలని అధికారులు ఆదేశించారు.

# రంజాన్ పర్వదినం వేడుకలు

## భక్తిశ్రద్ధలతో ముస్లింల ఈద్ ప్రార్థనలు



**చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** నెల రోజుల పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ముగియడంతో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు శనివారం భక్తి శ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఉదయం వేళ నూతన వస్త్రాలు ధరించి, గ్రామ శివారులోని ఈద్గాల వద్దకు చేరుకొని సామూహిక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా మత పెద్దలు ప్రవక్త సందేశాన్ని వినిపించి, రంజాన్ పండుగ విశిష్టతను ఆధ్యాత్మిక ప్రవచనాలతో వివరించారు. ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు ముస్లిం పెద్దలు తెలిపారు. గ్రామాల్లోని ముస్లిం సోదరులంతా ఈద్గా, మసీదుల వద్దకు ఒకేసారి చేరుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం కనిపించింది. ప్రార్థనల అనంతరం చిన్నాపెద్దలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఇళ్లకు వెళ్లి బంధుమిత్రులను ఆహ్వానించి షేర్ ఖుర్మా, వివిధ వంటకాలతో విందులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మసీదు వద్దకు వెళ్లి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహ గౌడ్, ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, బండ అంజయ్య, కొయగూర నర్సింహ, భీమిడి చిన్నవెంకట్ రెడ్డి, రత్నం నర్సింహ, బొడిగె బాలరాజు, బుస్సు భిక్షపతి, బొడిగె రవీందర్, దోర్నాల రామచంద్రయ్య, బొడిగె ప్రభాకర్, దుబ్బ కుమారస్వామి, బొడిగె బక్కశెట్టి, బొడిగె యాదయ్య, పంతంగి వెంకటేష్, నమ్ముల కిరణ్, బడే రవి, గరిషె అంజయ్య, యాదయ్య, మిద్దెల మధు, దిలీప్ పలువురు మసీదు వద్దకు వెళ్లి ముస్లిం సోదరులు మొహమ్మద్ జహంగీర్, మోల్ సాబ్, మొహమ్మద్ జబ్బార్, షేక్ మోసీన్, మొహమ్మద్ గాలీబ్, వాజీద్, యూసుఫ్, షేక్ అసద్ అలీ, మదార్, హర్షద్ అలీ, బాబా, అబ్దుల్, ఫకీరు, గఫ్ఫార్, ఫరీద్, బుజ్జు, మాజీద్, సాజీద్, ముజ్జు, సోహెల్, ముజీబ్, ఆసీఫ్, ఉస్మాన్, ఆమేర్, అదిల్, ఓమన్, ఆబేద్, అక్బర్, ఫర్వేజ్, చాంద్, ఖాలీద్ అలీ, సోనూ, అఖిల్, ఇర్ఫాన్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.




# బైక్ ని ఢీ కొట్టిన లారీ ..

## ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త** మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జడ్చర్లకోదాడ రహదారి పై బైక్ ని లారీ ఢీ కొట్టగా ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయా లయ్యాయి. మిర్యాలగూడ గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... సూర్యాపేట జిల్లా అన్నారం గ్రామానికి చెందిన శ్రీరాముల రాములు (60) మరో వ్యక్తితో కలిసి త్రిపురారంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా శ్రీనివాస్ నగర్ వద్ద వీరి బైక్ ని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో రాములు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఏపూర్ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్



**చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలు ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించుకోవడానికి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని ఏపూర్ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ సూచించారు. చిట్యాల మండలం ఏపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద హెల్ప్ ఏజ్ ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో టెలి మెడిసిన్ ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంను శనివారం సంస్థ హెల్ప్ ఏజ్ ఇండియా చౌటుప్పల్ ప్రాజెక్ట హెల్త్ వర్కర్ బండారు నాగరాజుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల అవి పెద్ద వ్యాధులుగా మారుతున్నాయన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా వృద్ధులు, పేద ప్రజలు తప్పనిసరిగా ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని గుర్తించి ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఆరోగ్య శిబిరాలు ప్రజలకు దగ్గర్లోనే వైద్య సేవలు అందించే వేదికలని ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరంలో సుమారు 85 మంది గ్రామస్తులు బీపీ, డయాబెటిస్ పరీక్షలు చేయించుకోగా వీరికి డాక్టర్ దివ్యశ్రీ ఆన్ లైన్ ద్వారా పర్యవేక్షించి, రోగులతో మాట్లాడి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ బొడ్డు అవినాష్, హెల్ప్ ఏజ్ ఇండియా వాలంటీర్ కుడికాల శ్రీనివాస్, సింగిల్విండో మాజీ డైరెక్టర్ గోపగోని శేఖర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి వడమాల,ఆకు పూజ

**కట్టంగూర్ మార్చి 21, ప్రభాతవార్త,**



వసంత నవరాత్రులు శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో మూడవ రోజు శనివారం ఆంజనేయస్వామికి వడమాల పూజ, తమల పాకుల పూజ ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఉత్సవ మూర్తులకు షోడశోపచార పూజలు చేసి, శ్రీరామ హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్ శర్మ శశిరేఖ దంపతులు, ఇల్లెందుల రామమూర్తి సంధ్య దంపతులు, రెడ్డిపల్లి సైదులు సైదమ్మ దంపతులు, కడవేరు కృష్ణవేణి, రాపోలు లక్ష్మి, గుండు రూప, కోమటి సుశీల, బండారు నాగమ్మ, ప్రవళిక ఉన్నారు.

# శాసనసభ విప్‌గా నియమితులైన వేములకు ఘన సన్మానం

**చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :**



తెలంగాణ శాసనసభ విప్‌గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు శనివారం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేముల వీరేశం శాసనసభ విప్‌గా నియమితులవడం నియోజకవర్గానికి గర్వ కారణమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత గల సైనికుడిగా, ఎమ్మెల్యేగా ఆయన చేస్తున్న సేవలను అధిష్ఠానం గుర్తించిందని ప్రశంసించారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగుతూ భవిష్యత్తులోనూ ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగు సురేష్, ఉప సర్పంచ్ పానుగుల్ల సునీత బుచ్చిరాములు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పానుగుల్ల అంజయ్య గౌడ్, మాజీ సింగిల్విండో డైరెక్టర్ గోపగోని వెంకన్న గౌడ్, మాజీ వార్డు సభ్యుడు ఏరుకొండ నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు నక్క యాదగిరి పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కారమే లక్ష్యం

## ఈదులూరు సర్పంచి విప్పలపల్లి అనితా శ్రీనివాస్



**కట్టంగూర్, మార్చి 21, ప్రభాతవార్త,** రానున్న వేసవి నేపథ్యంలో ఈదులూరు గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని మండలంలోని ఈదులూరు సర్పంచి విప్పలపల్లి అనితా శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలోని వాటర్ ప్లాంట్ దగ్గర అధునాతన సౌకర్యాలతో ప్రజలకు 24 గంటలు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో కార్డు సిస్టం ప్రారంభోత్సవాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తవిడబోయిన భవానినర్సింహ, గ్రామ ఉప సర్పంచ్ చింత నాగార్జున, వార్డ్ సభ్యులు పొన్న రమేష్, శ్యామల తుకారం, దండంపల్లి శ్రీను, నలమాద సైదులు, మురారి సైదమ్మ, చింత మంజుల, నామ ప్రశాంత్, తూర్పాటి లక్ష్మి, సూరారం అనిత, బీసం మహేష్, దేవి రెడ్డి పద్మ పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్ ) శుభాకాంక్షలు తెలిపిన ధైద రవీందర్

**కేతపల్లి ప్రభాతవార్త మార్చి 21**

కేతేపల్లి మండలం కొర్లపాడు గ్రామం లో ముస్లీం సోదరుల పవిత్ర రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్ ) సందర్భంగా కొర్లపాడులోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపి తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా కులమతాలకు అతీతంగా రంజాన్ పండుగ చేసుకోవాలని మతం వేరైనా అందరూ మనుషులు ఒకటే అని అన్నారు రంజాన్ మాసం ప్రారంభం నుండి 30 రోజుల వరకు ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేసి ఈనాడు ఉపవాస దీక్షలు విరమించి రంజాన్ నిర్వహించుకుంటున్నారు ఇలాంటి పవిత్ర మాసంలో ఉపవాసాలు ఉంటే ఎంతో పుణ్యాం వస్తుందని ఆయన అన్నారు కులమతాలకు అతీతంగా ఈ పండుగ జరుపుకుంటున్నారు అల్లా అందరిని సుఖసంతోషా లతో ఉంచాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు లీదీ యూసుఫ్ జానీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గార్లపాటి రవీందర్ రెడ్డి, కొర్లపాడు మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యా అంజయ్య యాదవ్, చిలుకూరు అంజయ్య, నాదం,జానీ, సుదర్శన్, నరేష్, , కళ్యాణ్, రాజశేఖర్, గిరి, సాయి, మహేష్, సతీష్, నాగరాజ్, మరియు తదితరులు పాల్గొన్నారు






## ముస్లిం సమాజానికి ఈద్ ముబారక్.

**కోదాడ, మార్చ్ 21, ప్రభాతవార్త :**

సత్యం, ధర్మం, పవిత్ర ఆలోచనల సమాహారమే రంజాన్ అని మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధి లోని సాలార్జంగ్ పేట ఈద్గా లో రంజాన్ పర్వదినం ప్రార్థనల అనంతరం మునిసిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి ముస్లిం లకు ఈద్ ముబారక్ తెలిపి మాట్లాడారు. పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన నెల రంజాన్ అని, మానవకోటికి ఇది మార్గదర్శకమన్నారు. అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలిపే ఆనంద వేడుక రంజాన్ అన్నారు. ముస్లింల సంక్షేమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల సహకారం తో కృషి చేస్తామన్నారు. ఈద్గా, షాది ఖానా లకు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు నిధులు మంజూరు చేశారన్నారు. కాగా పాలక వర్గం పక్షాన ముస్లిం ఈద్గా ప్రార్థనలకు ఏర్పాట్లు చేశారు.



ఏర్పాట్లపట్ల ముస్లిం లు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చీమ నరేష్ బాబు, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, బాగ్దాద్, బాజాన్, అజీమ్, మథర్, సాహెబ్, ఫయాజ్, మునిసిపల్ పలు వార్డుల కౌన్సిలర్ లు, పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా రంజాన్



**నడిగూడెం, మార్చి 21, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో శనివారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలను ఆచరించిన ముస్లింలు రంజాన్ పర్వదినంతో ఉపవాస దీక్షలు ముగిశాయి. రంజాన్ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ముస్లిం మత పెద్దలు ఈ సందర్భంగా రంజాన్ ప్రాధాన్యతను తెలియజేశారు. రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నడిగూడెం, సిరిపురం, వల్లాపురం, రామచంద్రపురం, రామాపురం, తెల్లబెల్లి, కేశవాపురం, రత్నవరం తదితర గ్రామాలలో ముస్లిం లు పెద్ద సంఖ్యలో ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకొని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. సేమ్యాలను తయారుచేసి బంధువులకు, స్నేహితులకు పంపిణీ చేశారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## మాదిగలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి...



**. కోదాడ, మార్చి 21, ప్రభాతవార్త:**

మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న నిరాహార దీక్షను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో శనివారం కోదాడలో దీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్షుడు చింతా బాబు మాదిగ, జిల్లా అధ్యక్షుడు పల్లేటి లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాణాల అబ్రహం, కనుక జానయ్య, దుబ్బ రమేష్, కలకొండ ఆదినారాయణ, గంధం యాదగిరి, కందుకూరి నాగేశ్వరరావు, బొల్లెపోగు స్వామి, బల్గురి హుస్సేన్, పిడమర్తి బాబురావు, కాశీ, ప్రసాదు, ఉప్పల వినోద్, రాజేష్, యువసేన నాయకులు చింతా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తం గా ఘనంగా రంజాన్ వేడుకలు



**మునగాల, మార్చి 21 , ప్రభాతవార్త :**

పవిత్ర రంజాన్ నెల సందర్భంగా గతనెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు తమ మత పెద్దల ఆదేశానుసారం శనివారం రంజాన్ వేడుకల్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ఈద్గా నందు వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులు తమ యొక్క ఈద్గా ల వద్ద ప్రత్యేక నమాజులకు హాజరై మత పెద్దల తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా ఈద్గా ల వద్ద కు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈద్గా ల నందు నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, అనంతరం స్నేహితులకు, బంధుమిత్రులకు సేమ్యాలను అందించడం జరిగింది. నివాసాలకు చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా రంజాన్ వేడుకల్ని నిర్వహించుకున్నారు.

## 23న ప్రత్యేక వైద్య శిబిరం

**కొండమల్లేపల్లి, మార్చి21, ప్రభాతవార్త:**

ఈనెల 23న స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఉషారాణి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ కంటి, డెంటల్ ఆర్థో, గైనిక్ చిల్డ్రన్ స్పెషలిస్టులు, ఇతర వ్యాధు లకు సంబంధించి ఆయా విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొని ఉచితంగా సేవలందిస్తారని తెలిపారు. మండల ప్రజలందరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఇరాన్ పై యుద్ధం అప్రజాస్వామికం



**మునగాల ,మార్చి 21, ప్రభాతవార్త**

:ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ, ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ఆవేదన వ్యక్తంచేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పటల్లో శనివారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరాన్ దాడులు సైనిక స్థావరాలనే కాకుండా, పౌర నిర్మాణాలను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నాయని, అప్రజాస్వామికమని అన్నారు. మానవీయ సంక్షోభానికి దారితీస్తుందని పలువురు తెలిపారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అనుమతి లేకుండా దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఏకపక్ష దాడులు చర్చలు జరుగుతున్న సమయంలోనే దాడులకు తెగబడటం మంచి విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని, ఇది అప్రజాస్వామిక చర్యగా భావిస్తున్నారని వారు అన్నారు. అంతర్జాతీయ శాంతికి భంగం వాటిల్లుతుందని అంతర్జాతీయ సమాజం ఆందోళన చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆఖిలపక్షల నాయకులు ములకలపల్లి రాములు, పందిరి నాగిరెడ్డి, రాయిపూడి చిన్ని, కాసర్ల వెంకట్, కాసర్ల కోటేశ్వరరావు, సాయి గాయత్రి విద్యాలయ కరస్పాండెంట్ ఆర్వపల్లి శంకర్, స్వారాజ్యం, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, సుంకర అజయ్ కుమార్, ఉప్పుల యుగేందర్ రెడ్డి, స్టాలిన్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, బచ్చు అశోక్, రామకృష్ణారెడ్డి, చందా చంద్రయ్య, సోమపంగు జానయ్య, వినోద్, నందిపాటి సైదులు, నెమ్మది మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో మెయిన్ రోడ్డుపై ఫ్లెక్సీలు నిషేధం... మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



**చండూరు, మార్చి21.ప్రభాతవార్త:**

మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్డు, డివైడర్‌కు రెండువైపుల డివైడర్ మధ్యలో ఉన్న కరెంటు స్తంభాలకు ఎటువంటి ఫ్లెక్సీలను పెట్టకూడదని మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. మెయిన్ రోడ్డు వెంట, డివైడర్ పైన, యు టర్నింగ్‌లలో, రోడ్డు మలుపులలో ఫ్లెక్సీలు పెట్టడం వల్ల అనేక యాక్సిడెంట్లు అవుతున్నాయని మున్సిపాలిటీ పాలకవర్గానికి ప్రజలు ఫిర్యాదు చేయడం వలన మున్సిపాలిటీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. మెయిన్ రోడ్డు వెంటవున్న డ్రైనేజీ బయటి భాగంలో మాత్రమే ఫ్లెక్సీలు పెట్టుకోవాలని సూచించారు. మెయిన్ రోడ్‌లో, డివైడర్లలో మధ్యలో కరెంటు స్తంభాలకు ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టరాదని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్ఎల్. మల్లేశం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఫ్లెక్సీలు పెట్టినట్లయితే ఫ్లెక్సీ షాప్‌ల యాజమాన్యాలపై, ఫ్లెక్సీలు చేయించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్ర శేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదిరెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య పెంపుపై ఫోకస్

**నడిగూడెం, మార్చి 21, ప్రభాతవార్త**

:ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విషయమై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే వచ్చే విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వము బడ్జెట్లో నిధులు కేటాయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఫలితాలు ఆశాజన కంగా ఉండడంతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా వచ్చే విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టేందుకు ప్రభు త్వం నిర్ణయించింది. సూర్యాపేట జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కాలేజీ లు, నల్లగొండ జిల్లాలో 15, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం ముందస్తుగా ప్రచారాలు నిర్వహించడంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఇక వచ్చే విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజనం అమలు చేస్తే విద్యార్థుల సంఖ్య మరింత పెరగనుంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుకునే విద్యార్థులు మధ్యాహ్నం సమయానికి ఇంటి ముఖం పడుతున్నారు. ఆకలికి ఆగలేక ఇంటికి వెళ్లడంతో మధ్యాహ్నం తర్వాత తరగతులకు హాజరు శాతం తక్కువ అవుతుంది. మధ్యాహ్నం భోజనం అమలు చేస్తే ఇక కాలేజీల్లోనే సమయం ముగిసేంతవరకు ఉంటారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల లెక్చరర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వాహనదారులకు నాణ్యమైన పెట్రోలును సరఫరా చేయాలి

**కొండమల్లేపల్లి, మార్చి21, ప్రభాతవార్త:**

వాహనదారులకు బంకు యజమానులు నాణ్యమైన పెట్రోలును సరఫరా చేయాలనిఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం చిన్నారులపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంకును ప్రారంభించి, శుభాకాంక్షలు తెలిపారు. వాహనదారులకు, రైతులకు గ్రామంలో అందుబాటులో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వాహనదారులకు కల్తీ లేనటువంటి నాణ్యమైన పెట్రోలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందుల వెంక టయ్య, కాంగ్రెస్ నాయకులు దూదిపాల శ్రీధర్‌రెడ్డి, ఆలంపల్లి నరసింహ, నాయని మాధవరెడ, ఉట్కూరి వేమనరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ముచ్చర్ల శ్రీకాంత్, బంకు నిర్వాహకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, శోభ శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మస్తుదన్‌రెడ్డి, నరేందర్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**త్రిపురారం, మార్చి 21. ప్రభాతవార్త:.**

ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ వేడుకలను శనివారం ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గత నెల రోజులుగా ఉపవాస దీక్షలు చేపట్టి శుక్రవారం రాత్రి నెలవంక కనబడడంతో ముస్లిం మత పెద్దల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వేడుకల్లో ముస్లిం సోదరులందరూ నూతన దుస్తులు ధరించి మజీద్ కెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు పరష్ప రం ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మసీదులతో పాటు పెద్దదేవులపల్లి, అప్పలమ్మ గూడెం, రాజేంద్రనగర్ తదితర గ్రామాల్లో గల మసీదులను రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలకు



ముస్తాబులు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫా అందించి ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, నవాబ్ రసూల్, సలీం సార్,దస్తగిరి, రఫీ, సైదావలి, మీరావలి, లతీఫ్, సయ్యద్ బాబా, హుస్సేన్, రాజ్ మహమ్మద్, వహీద్, బాల సైదులు తదితరులున్నారు.




# ఘనంగా రంజాన్ పండుగ

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 21:**

అనుముల మండలం, హాలియా మున్సిపాలిటీలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గా ల వద్ద ప్రార్థనలు నిర్వహించి ఒకరినొకరు ఆ లింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇబ్రహీంపేట ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు, కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియాలోని దర్గా వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్, కౌన్సిలర్లు కుందూరు



వెంకటరెడ్డి, చెరుపల్లి ముత్యాలు, బొంగరాల యేసు రాజు, కౌన్సిలర్ల సలహాదారులు చిట్టిపోలు కరుణాసాగర్, పిల్లి ఆంజనేయులు, మజార్ మోహినిద్దీన్, నకిరేకంటి సైదులు, ఎడవల్లి రంజిత్, ముస్లిం మైనార్టీ నాయకులు బాబుద్దిన్, నసరుద్దీన్, అన్వర్ దిన్, అమీర్ అలీ, షర్ఫుద్దీన్, జావిద్, గడ్డం రమణయ్య, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పాశం వారి గూడెం లో బ్రాహ్మణ ఎల్లమ్మకు పూజలు

**గుర్రంపోడు,మార్చి 21, ప్రభాతవార్త :**



మండలంలోని పాశం వారి గూడెం గ్రామంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో బ్రాహ్మణ ఎల్లమ్మకు శనివారం పూజలు నిర్వహించారు. కళ్యాణం జరిపించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా బ్రాహ్మణ ఎల్లమ్మకు పూజలు జరిపిస్తామని, ప్రజలంతా పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాశం వేణుగోపాల్ రెడ్డి, పాశం వెంకట్ రెడ్డి, పాశం భూపతి రెడ్డి,మంద పుష్పలత, శ్రీలత, రాధమ్మ,వసంత తదితరులు పాల్గొన్నారు.

# నిఘ కెమెరాలతో దొంగతనాలకు చెక్



**బొమ్మలరామారం మార్చి 21 ప్రభాతవార్త:**

నిఘా కెమెరాలతో దొంగతనాలకు చెక్కు పెట్టవచ్చునని బొమ్మలరామారం మండల ఎస్సై బుగ్గ శ్రీశైలం అన్నారు శనివారం మండలంలోని కాజీపేట గ్రామ చౌరస్తాలో అదే గ్రామానికి చెందిన కోడిమల పాపిరెడ్డి 84 వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు ప్రతి గ్రామంలో దాతలు ముందుకు వచ్చి వారి వారి గ్రామంలో ఉన్న ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే దొంగతనాలకు చెక్కు పెట్టవచ్చునని సీసీ కెమెరాలు భద్రతాపరంగా మూడో కన్నుగా పనిచేస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేముల వీరేశాన్ని కలసి శుభాకాంక్షలు తెలిపిన చెర్వుగట్టు సర్పంచ్,నాయకులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 21**



తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్‌గా నియమితులైన నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశంని చెర్వుగట్టు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చెర్వుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, దేవస్థాన మాజీ చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వారాల రమేష్, జిల్లా నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి తదితరులు వేముల వీరేశంను అభినందించారు.అలాగే మండల నాయకులు మల్గ శంకర్, చీర లింగస్వామి, మాజీ వార్డ్ సభ్యులు కూకుట్ల చంద్రయ్య, కూకుట్ల గణేష్, గంట శేఖర్, వార్డ్ సభ్యుడు కూకుట్ల శ్రీకాంత్, రేగట్టే శ్రీనివాస్ రెడ్డి, మిట్టే వెంకట్ రెడ్డి, కట్ట సాయి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వేముల వీరేశం నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు.

# రోడ్డు ప్రమాదంలో ll ఏళ్ల బాలుడు మృతి



**మోత్కూరు, మార్చి 21 ప్రభాతవార్త:**

మోత్కూరు పోలీస్ స్టేషన్ పరిధి పాలడుగు గ్రామంలో శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న బాలున్ని వేగంగా వెళుతున్న కారు ఢీకొట్టడంతో సంఘటన స్థలంలోనే బాబు మృతి చెందాడు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, నార్కట్ పల్లి మండలం బాజకుంట గ్రామానికి చెందిన మత్స్యగిరి, సువర్ణ దంపతులు తన కుమారుడు అనిరుద్ (11) తో కలిసి, పాలడుగు గ్రామంలో తన బంధువైన (సువర్ణ కు అన్న) పబ్బు హనుమయ్య ఇంట్లో జరుగుతున్న పెళ్లికి హాజరయ్యారు. శుక్రవారం సాయంత్రం గ్రామంలోని ప్రధాన రహదారిని దాటుతున్న క్రమంలో అనిరుద్ ని హైదరాబాద్ బాగ్ లింగంపల్లి కి చెందిన టీఎస్ 09 ఎఫ్ టి 6121 నంబర్ గల కారు వేగంగా వచ్చి బాలుడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడు ఎగిరి పడి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన అనిరుద్ ను వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. అనిరుద్ ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. స్థానికుల సమాచారం ప్రకారం, గ్రామంలో రహదారి ఇరువైపులా ఏర్పాటు చేసిన భారీ గేట్లను కొందరు తొలగించి రహదారికి అడ్డుగా రాకపోకలు సాధిస్తుండడంతో వేగంగా వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాదాలకు సంభవిస్తున్నాయని తెలిపారు. అధికారులు పర్యవేక్షి ంచి బారి గేట్లను తొలగించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుడి తండ్రి మత్స్యగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు మోత్కూర్ ఇన్స్పెక్టర్ సి. వెంకటేశ్వర్లు విలేకరులకు తెలిపారు.

# ఇందిరా నగర్ పర్ణశాల లో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**.ప్రభాత వార్త కల్చరల్ విభాగం మార్చి 20**

.శ్రీరామనవమి వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉగాది పండుగ పురస్కరించుకొని నగరంలోని రోటరీ నగర్ పర్ణశాలలో కలశ స్థాపన, పుణ్యావచనం, అంకురార్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో వి.వి నరసింహారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరామనవమికి పూజ, వడ్ల మొలకలు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీరామనవమి, నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ చేసినట్టు తెలియజేశారు.

# మండలంలో రంజాన్ సందడి

**ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన చిరుమర్తి**



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 21**

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్థానిక మసీదులో ఈదుల్ఫితర్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం మాజీ శాసనసభ్యుడు చిరుమర్తి లింగయ్య మత పెద్దలను, ముస్లిం సోదరులను మర్యాదపూర్వకంగా కలసి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పర్వదినం శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర ప్రేమను పెంపొందించే పవిత్రమైన సందర్భంగా అభివర్ణించారు. సమాజంలో ఐక్యతను బలపరచే ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శ్రేయస్సు నింపాలని ఆకాంక్షి ంచారు.ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఆయన, పండుగ సందడిని పంచుకున్నారు. పట్టణంలో రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ పై అవాకులు చివాకులు చేస్తే సహించం

**మునుగోడు మార్చి 21 ప్రభాత వా**



మతిస్థిమితం లేని కొంతమంది టిఆర్ఎస్ నాయకులు కోమటిరెడ్డి బ్రదర్స్ పై అవాకులు చవాకులు నిరాధారణమైన ఆరోపణలు చేస్తే నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మిమ్మల్ని ఉరికించి కొడతారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు విలేకరుల సమావేశంలో విరుచుకుపడ్డారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎంతోమంది నిరుపేదల తన సొంత ఖర్చులతో ప్రాణాలను కాపాడి ప్రాణదాతగా నిలుచుండన్నారు. అలాంటిది చేతిలో సెల్ ఏదో మైకు ఉంది కదాని విషయ పరిజ్ఞానం లేకుండా నిజానిజాలు తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లుగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గురించి మాట్లాడితే ఒక్కొక్కరి నాలుక చీరేస్తాం ఖబర్దార్ అని హెచ్చరించారు. గత ప్రభుత్వం వల్ల నియోజకవర్గం అన్ని రంగాలలో అత్యంత వెనుక బాటుకు గురైందనీ ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను కన్నులుండి చూడలేని స్థితిలో ప్రతిపక్ష నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ యొక్క దూర దృష్టికి ప్రతిరూపమే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ రూపకల్పనని.. వైయస్సార్ హాయంలోనే ప్రాజెక్టును తీసుకొచ్చి ముప్పావు వంతు పూర్తి చేసిన విషయం గుర్తు చేశారు. పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక్క పైసా కూడా తీసుకొచ్చిన పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తిచేసి సాగునీరు అందిస్తుంటే కొంతమంది కారు కూతలు కూస్తున్నారన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రధాన ఎడమ కాలువ ఉరుమడ్ల వరకే ఉంటే .. దానిని కిష్టాపురం ( 12.5 కిలోమీటర్లు ) వరకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విస్తరింప చేసిండని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందించాలని దృఢ సంకల్పంతో రిటైర్డ్ ఇంజనీర్లతోటి ఎన్నో మార్లు సమీక్షలు జరిపి ప్రభుత్వంతో మాట్లాడి డిపిఆర్లు సిద్ధం చేశారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ నుంచి తన సొంత ఖర్చులతో కాల్వలు తవ్వించి పులిపలుపుల గ్రామానికి సాగునీరు అందించిన ఘనత ఆయనది అన్నారు. శివన్న గూడెం, కృష్ణరాంపల్లి భూ నిర్వాసితులకు డబ్బులు ఇప్పించడానికి చేతగాని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఇప్పుడు ఏదుల రిజర్వాయర్ నీటిమట్టం స్థాయి గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు.

గత ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ నాయకులు ఎన్నో అవినీతి, భూకబ్జాలు చేసిందని ఆరోపించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏ రోజు భూకబ్జాలు, అవినీతి పాల్పడలేదని తన కష్టపడి సంపాదించుకున్న డబ్బుతోనే సామాజిక చేస్తుండన్నారు. ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలు కంటి సమస్యతో ఏ ఒక్కరు బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతోమంది నిరుపేదల కండ్లల్లో వెలుగులు నింపిండు అని.. అయినా కన్నులుండి చూడలేని కబోదులు రాజగోపాల్ రెడ్డి ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తన సొంత నిధులు కోటిన్నర రూపాయలు ఖర్చుపెట్టి మర్రిగూడ మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు రామలింగయ్య, జాల జగన్, కదిరి లింగయ్య, గోపగోని పాపయ్య, దాసరి గోవర్ధన్, ఏర్పుల మోహన్ బాబు, కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు, జక్కుల రేణుక మహేష్, నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి, జాల వెంకన్న, పందుల భాస్కర్, నడంపల్లి యాదగిరి, మాధగోని రాజేష్ గౌడ్, నకరికంటి యాదయ్య, మాధగోని దేవలోకం, వరికుప్పల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

---




## వెంకన్న పార్థివ దేహానికి నివాళులర్పించిన ఆరే



**మునుగోడు మార్చి 21 ప్రభాత వార్త**

మండల కేంద్రానికి చెందిన పులకరం మారయ్య తన కుమారుడు వెంకన్న (32) శుక్రవారం రైల్వే ప్రమాదంతో మరణించారు. విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు శనివారం వెంకన్న మృతదేహానికి నివాళి అర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుడు గా ఆయన సేవ స్ఫూర్తి కొనసాగిస్తానని అన్నారు. మృతుడి కుటుంబానికి ఎల్లా వేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి చెన్నారెడ్డి, యసరాణి సైదులు, నారగోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



**చింతపల్లి, మార్చి21, ప్రభాతవార్త:**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని చింతపల్లి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా శనివారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, పాల్గొని మైనార్టీ మిత్రులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. ఈద్గా వద్ద పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మిత్రులు, మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్ పాషా, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముష్క, సలీం, వాజిద్, రఫీ, రహీముద్దీన్, షఫీ, ఉస్మాన్, జాంగిర్, గౌస్ అలీ, మైనార్టీ నాయకులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**చండూరు, మార్చి21. ప్రభాతవార్త:**



చండూరు మున్సిపల్‌లో గల ఈద్గా వద్ద శనివారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ దివ్య ఖురాన్ ముస్లింల పవిత్ర గ్రంథం అని, ఈ మాసంలో ఆవిర్భవించిందని తెలిపారు. రంజాన్ పండుగ సమస్త మానవాళికి శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, మత సామరస్యానికి ప్రతీక అని, క్రమశిక్షణ, దాతృత్వం, ధర్మనిబద్ధత, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడి గిరిబాబు, మున్సిపల్ కౌన్సిలర్ కోడి సుష్మ వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు కటకం రమేశ్, బుషిపాక వాసు అయిత రాజు, మల్లేష్., కమ్రుద్దీన్, కరెంటు షరీఫ్ , కరెంట్ లైన్ ఇన్స్పెక్టర్ యం.డి. నిరంజన్ అలీ, సయ్యద్ జావిద్, జిన్నా, లతీఫ్ పాష, షజ్జు పాష, ఎజాస్, ఖలీల్, రహీం బాబా, హైమద్, సాదక్, జన్ను, వహీద్, ాంద్‌పాష, యూనస్, పున్న సైదులు, ఏకాలపు ఆంజనే యులు, కలెట్ల మారయ్య, మాస కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

---

## నిరాహార దీక్ష కరపత్రాల ఆవిష్కరణ

**చింతపల్లి, మార్చి21, ప్రభాతవార్త:**



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై ఇందిరా పార్కు వద్ద మార్చి 30న మాదిగ దండోరా నిరాహార దీక్ష చేపట్టనున్నారు. ఈ మేరకు శనివారం చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సందే ఏసుమాది అధ్యక్షతన కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాంజీ సైదులు మాదిగ, జిల్లా నాయకులు కొండేటి మధు, రాష్ట్ర నాయకులు ఎర్ర జగన్ మాదిగ, రామకృష్ణ, కంబాలపల్లి రామకృష్ణ, సందే ముత్తయ్య, పేర్ల చిన్న మల్లయ్య, శంకర్, కంబాలపల్లి గిరి, తదితరులు పాల్గొని హక్కుల సాధన కోసం మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.

---

## మర్రిగూడలో రంజాన్ వేడుకలు

**మర్రిగూడ, మార్చి21, ప్రభాతవార్త:**



మర్రిగూడ లో రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరిష లోకేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా అందరికీ శాంతి, శ్రేయస్సును ప్రసాదించాలని, ఈ రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ఉపసర్పంచ్ మహేశ్వరం రమేష్, వార్డ్ సభ్యులు యండి జమీర్, నల్ల చంద్రశేఖర్ గౌడ్, మాజి కోఆప్షన్ సభ్యులు యాకుబ్ అలీ, యండి జబ్బార్, యాసిన్ అలీ, అశ్వక్ , యూసుఫ్, సలీం, అరిఫ్, షఫీ తదితరులు

---

## మున్సిపల్‌వార్షిక బడ్జెట్ సమావేశం

**చండూరు, మార్చి21. ప్రభాతవార్త:**

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అధ్యక్షతన 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ పై సమావేశంను నిర్వహించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటి ఆదాయం మెరుగు పర్చుతూ, పారిశుధ్యం పనులు, ప్రజల సౌకర్యాలు, నీటి సమస్యలు దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ రూపొందించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మునిసిపల్ కమీషనర్ మల్లేశం మాట్లాడుతూ బడ్జెట్ అంచనాలు 2026-27లో పొరుగుసేవల ఉద్యోగుల జీతాలు, పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, సమీకృత సంతల అభివృద్ధి, వివిధ వార్డులలో అభివృద్ధి పనులు. 10శాతం నిధులను హరితహారం పనులకు కేటాయించామన్నారు. 2026-27 సం, నికి అంచనా సాధారణ ఆదాయం రూ. 2.91 కోట్లు, సాధారణ వ్యయం రూ. 2.88 కోట్లుగా ప్రవేశపెట్టడమైందని తెలిపారు. ఈ ఆర్థిక సం.కు సవరించిన బడ్జెట్ 2026-27 ఆర్థిక సం, కు బడ్జెట్ అంచనాలు పరిశీలించి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రములో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, భుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, మేనేజర్ అరుణ, సీనియర్ అకౌంటెంట్ శృతిరెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవిందరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పది పరీక్షల విరామం...వినియోగిస్తే మెరుగైన ఫలితం

చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :





పదో తరగతి వార్షిక పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు లభించిన విరామ దినాలు సద్వినియోగం చేసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉందని విద్యావేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే హిందీ పరీక్షతో రెండు సబ్జెక్టులు పూర్తయ్యాయి. మిగిలిన ప్రధాన పరీక్షలు ఈ నెల 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న భౌతిక శాస్త్రం, 7న జీవ శాస్త్రం, 13న సాంఘిక శాస్త్రంగా నిర్వహించనున్నారు. ఈసారి పరీక్షల మధ్య నాలుగైదు రోజుల విరామం ఇవ్వడంతో విద్యార్థులకు పునశ్చరణకు సమయం దొరికింది. అయితే మండలంలోని పలు పాఠశాలల్లో కొందరు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోకుండా బడులకు గైర్హాజరవు తున్నట్లు తెలుస్తోంది. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి మొత్తం 417 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారు. ఇందులో ప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 221మంది విద్యార్థులున్నారు. ఎప్పటిలాగే పరీక్షలకు సిద్ధమవుతున్నారు. పరీక్ష లేని విరామ దినాల్లో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను పాఠశాలకు రప్పిస్తున్నారు.

### హాజరైతేనే మంచి ఫలితం..

పరీక్షలేని విరామ రోజుల్లో పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చదివే అవకాశం ఉంటుంది. సందేహాలు వెంటనే నివృత్తి చేసుకోవచ్చు. ముఖ్యమైన ప్రశ్నలపై స్పష్టత వస్తుంది. తోటి విద్యార్థులతో కలిసి బృంద పఠనం చేయడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇది ఫలితాలను మెరుగు పరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

### తల్లిదండ్రులు చొరవ చూపాలి...

విరామ రోజుల్లో ఇంటి వద్ద ఉంటే విద్యార్థులు సమయాన్ని పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నారు. స్నేహితులు, ఇంటి వాతావరణం, మొబైల్ వంటి దృష్టి మళ్లించే అంశాలు చదువుపై ప్రభావం చూపుతాయి. దీంతో పరీక్షలకు అనుకున్న స్థాయిలో సిద్ధం కావడం కష్టమవుతోంది. కావున విద్యార్థులను పాఠశాలకు పంపించే విషయంలో తల్లిదండ్రులు చొరవ చూపాలి. పిల్లలు చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించాలి. ఆరోగ్యంపై కూడా శ్రద్ధ తీసుకోవాలి.

### ప్రత్యేక ప్రణాళిక, శ్రద్ధ అవసరం

**పానుగోత్ సైదానాయక్, ఎంఈవో, చిట్యాల**



పరీక్షలేని విరామ దినాల్లో పదో తరగతి విద్యార్థులను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలి. ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో బోధన చేపట్టాలి. తదుపరి పరీక్షకు సంబంధించి ఉపాధ్యాయులు విద్యార్థులకు ముఖ్యమైన ప్రశ్నలపై దృష్టి సారించి పునశ్చరణ చేయించాలి. అభ్యాస దీపికలను వినియోగించేలా చూడాలి. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలి.

# ఆత్మీయ భరోసా ను వెంటనే అమలు చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు**



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 21** శనివారం రోజు నకిరేకల్లు మండల కేంద్రంలో వ్యవసాయ కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న వెంకులు ప్రారంభించి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ కార్మికులందరికీ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తానని చెప్పి నేటికి అమలుకు నోచుకోలేదని కోటి ఆశలతో రేవంత్ రెడ్డిని అధికారంలోకి తీసుకొచ్చిన వ్యవసాయ కార్మికులక కుటుంబాలకు సంవత్సరానికి 12,000 ఆత్మీయ భరోసా కింద ఇస్తామని తీపి కబురు చెప్పి రెండు సంవత్సరాలు దాటిన నేటికి ఇవ్వలేదని ఆయన తెలియజేశారు రాష్ట్ర బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి 40 శాతం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నిన్న జరిగిన బడ్జెట్ సమావేశంలో ఒక్క పైసా కూడా కేటాయించలేదని రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించకుంటే కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన 60 శాతం నిధులు ఇవ్వమని మోడీ ప్రభుత్వం తెలిపిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు జరగలేదని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేస్తూ వివిజి రాంజీ బిల్లును తీసుకురావడం అనేది జరిగిందని దాని వలన వ్యవసాయ కార్మికులకు ఉపాధి దూరమవుతుందని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రం తెచ్చిన బిల్లును వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షించదగ్గ విషయమని కానీ బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులందరికీ మూడు వేల రూపాయల పెన్షన్ను ఇచ్చే పద్ధతులు వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నకిరేకల్లు మండల కార్యదర్శి సాకుట్ల నరసింహ ప్రజా సంఘాల నాయకులు మర్రి వెంకయ్య ఒంటెపాక కృష్ణ ఏర్పుల రాజేశ్వర్ లక్ష్మమ్మ యాదమ్మ ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల

నకిరేకల్, ప్రభాతవార్త, మార్చి 21,

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం నకిరేకల్ పట్టణంలోని మసీదు వద్ద, మండలంలోని ఇస్లాంపురం గ్రామంలో ఈద్గా, మసీదులో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు ప్రార్థనల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ రంజాన్ పండుగ పరస్పరం సౌభ్రాతృత్వం, శాంతి, దయా గుణాలు, సేవాభావాన్ని పెంపొందించే పవిత్రమైన పర్వదినమని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలోని మైనార్టీ సోదరుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడంతో పాటు రంజాన్ తోఫా అందజేసినట్లు వెల్లడించారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి పవిత్ర రంజాన్ పండుగను జరుపుకుంటున్న ప్రతి ఒక్కరిని ఆ అల్లా చల్లని చూపు చూడాలని, అందరూ సుఖ సంతోషాలు ఆయురా రోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు ఉన్నారు.






# రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

చిట్యాల, మార్చి 21, ప్రభాతవార్త



రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలకు పలు పార్టీలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు జరిగిపోతుల సత్యనారాయణ, కోనేటి ఎల్లయ్య , డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, నాయకులు పందిరి రమేష్, షేపూర్ యాదయ్య, ఎద్దులపురి కృష్ణ, గుండెబోయిన సైదులు, దేశపాక రాజేష్, సిలివేరు శేఖర్, దాముసూరి అశోక్, కోసనం అశోక్, ఏనుగు నరసింహ రెడ్డి, దాసరి నరసింహ, సిపిఎం నాయకులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య, షీలా రాజయ్య తదితరులు ఉన్నారు.

# ఎంఎల్ఏ వేముల వీరేశంను మర్యాదపూర్వంకంగా కలిసిన నాయకులు

చిట్యాల, మార్చి 21, ప్రభాతవార్త



తెలంగాణ శాసనసభ విప్ గా నియమితులను సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశమును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన కలిసి శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. తాళ్ల వెల్లంల సర్పంచ్ జోగు సురేష్, మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఉప సర్పంచ్ పానుగుల సునీత, బుచ్చి రాములు గౌడ్, పానుగుల అంజయ్య గౌడ్, గోపగోని వెంకన్న గౌడ్, ఏరుకొండ నరసింహ, నక్క యాదగిరి తదితరులున్నారు.

# ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుడిగా చెరుకు నర్సింహ్మ

కట్టంగూర్, మార్చి 21, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండలంలోని పామనుగుండ్ల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చెరుకు నర్సింహ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం గౌరవ సలహా దారుడిగా నియమితు లయ్యాడు. శనివారం హైదరాబాద్లో జరిగిన ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో చెరుకు నర్సింహను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు లావుడ్య రాములు నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చెరుకు నర్సింహ్మ మాట్లాడుతూ ఉప సర్పంచ్లకు గ్రామీణాభివృద్ధి, సమస్యల పరిష్కారంలో సూచనలు, సలహాలు ఇస్తానని తెలిపారు. నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్, సహకరించిన జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రంజాన్ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

**మత కలహాలు లేకుండా సోదరభావంతో,**
**ఐక్యతతో రంజాన్ పండుగను జరుపుకోవాలి**
**రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి**
**కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**.నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 21** రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం ఆయన నల్గొండ పట్టణంలోనిమునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులతోకలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గత 30 రోజుల పాటు ముస్లింలు కఠోర దీక్షలు, ప్రార్థనలు చేశారని ,క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయిక పవిత్ర రంజాన్ పర్వదినం అని అన్నారు. అల్లా వారందరి జీవితాలలో వెలుగులు నింపాలని మంత్రి ఆకాంక్షించారు. అల్లా ఆశీర్వాదంతో సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. ముస్లిం సోదరులంతా రంజాన్ పండుగను కుటుంబ సభ్యులందరితో కలిసి భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలిపారు. నల్గొండ పట్టణంలోగత 30 సంవత్సరాలుగా హిందు , ముస్లింలు ఎలాంటి మత కలహాలు లేకుండా పండుగలు శాంతియుతంగా జరుపుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నదని, ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లింల సంక్షేమానికి రూ.3,500 కోట్లను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లింలకు విద్య, ఉద్యోగ రంగాలలో 4 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రిజర్వేషన్ల వల్ల ముస్లింలు వివిధ రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి ,ఏ ఎస్ పి రమేష్. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీజ్ ఖాన్,తహసిల్దార్ పరుశురాములు, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి ,స్థానిక కార్పొరేటర్ మామిడి కార్తీక్, సుభాష్, నవీన్ ,అధికారులు, మైనార్టీ నాయకులు ,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్.

**ఐక్యతతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం...**
**ఎమ్మెల్యే బాలు నాయక్.**



**దేవరకొండ, మార్చి 21,ప్రభాత వార్త :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు దేవరకొండ పట్టణంలోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ఈద్‌ఉల్ ఫితర్ సామూహిక ప్రార్థన కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి పాల్గొని, ముస్లిం మత పెద్దలు, సోదరులతో ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ముస్లిం సోదర సోదరీమణులందరికీ పవిత్ర ఈద్‌ఉల్‌ఫితర్ (రంజాన్) పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, కరుణ మరియు సహనానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ మన అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు.తెలంగాణ గంగాజమునా తెహజీబ్‌కు నెలవు. మన రాష్ట్రంలోని మత సామరస్యం, ఐక్యత ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.ప్రజా ప్రభుత్వంలో మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యం,ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి మా ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుంది.అల్లా ఆశీస్సులతో ప్రతి ముస్లిం కుటుంబం ఆనంద ఆరోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, డిఎస్పి. శ్రీనివాసరావు , సి.ఐ. వెంకట్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం

**మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశాం...!**
**పేదవాని ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్లు..**
**ఈ ఏప్రిల్ లోనే రెండోవిడత ప్రారంభం.**
**మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్నాం...ఎమ్మెల్యే బాలు నాయక్.**

**దేవరకొండ, మార్చి 21,ప్రభాత వార్త :** దేవరకొండ నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించి, ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఉందని సంక్షేమ పథకాలను మహిళా లబ్ధిదారుల పేరున అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కూడా వారిని ఈ ప్రజా ప్రభుత్వం భాగస్వాములను చేస్తోంది అని అన్నారు.పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్లు.కులం, మతం, పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేస్తున్నాం.ఒక్క రూపాయి కూడ అవినీతికి తావు లేకుండా, పారదర్శకంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం. అర్హులైన పేదలందరికీ మరో మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తాం. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చరిత్ర సృష్టించాం. ఒక్కో ఇంటికి రూ.5 లక్షల మంజూరు. మొదటి దశలోనే రూ.4.5 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభం. ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు భారీ కేటాయింపు. ఈ ఏప్రిల్ లోనే రెండోవిడత ప్రారంభం అవుతుందని కచ్చితంగా అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, గ్రామ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.








## గౌరు కవితకు మిద్దెతోట పురస్కారం

**నల్లగొండ, ప్రభాతవార్త మార్చి 21**



ప్రకృతి వ్యవసాయం, ఇంటి పంటల సాగులో విశేష కృషి చేస్తున్న వారికి అందించే అత్యున్నత పురస్కారం ఈ ఏడాది నల్గొండ జిల్లాను వరించింది. రైతునేస్తం ఫౌండేషన్ దశమ వార్షికోత్సవం సందర్భంగా ప్రకటించిన శ్రీ తుమ్మేటి రఘోత్తమరెడ్డి రైతునేస్తం మిద్దెతోట పురస్కారం2025 కు నల్గొండకు చెందిన గౌరు కవిత ఎంపికయ్యారు. రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కొర్నెపాడులోని రైతు శిక్షణ కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు (రిటైర్డ్ ఐ.ఏ.ఎస్), ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఈ సత్కారం అందజేశారు. గత ఐదేళ్లుగా మిద్దెతోట సాగు చేస్తూ, సేంద్రియ పద్ధతిలో కూరగాయలు, పండ్లు పండిస్తూ.. పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నందుకు గాను రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఎంపిక చేసిన 30 మందిలో గౌరు కవిత ఒకరిగా నిలిచారు. పర్యావరణ హితంగా ఇంటిపంటలను పండిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తున్న గౌరు కవిత కృషి అభినందనీయం. నల్గొండ పేరును రాష్ట్ర స్థాయిలో నిలిపినందుకు జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా గౌరు కవిత భర్త గౌరు శ్రీనివాస్ భారతీయ జీవిత బీమా నల్లగొండ బ్రాంచ్ 2లో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు గౌరు శ్రీనివాస్ కవిత దంపతులను అభినందించి, ఘనంగా సన్మానించారు.

## దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు.

**మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్.**



**దేవరకొండ, మార్చి 21,ప్రభాత వార్త :** బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తోనే మైనారిటీల సంక్షేమం సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా అభివృద్ధి కోసం కేసీఆర్ సర్కార్ అవసరమైన నిధులను మంజూరు చేసిందన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పునరుద్ఘాటించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ,దయ , సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని,తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పర్వదినం ప్రతీక అని ఆయన తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కార్ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, నేటికీ గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# రైతులను మోసం చేస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు

**భువనగిరి రూరల్ మార్చి 21 ప్రభాతవార్త**

:ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా,బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకుండా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు.శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ దేశంలోని గ్రామీణ ప్రాంత పేదలకు, వ్యవసాయ కూలీలకు కీలకంగా ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి బడ్జెట్లో నిధులు కోత విధించి అనేక భారాలు మోపారని విమర్శించారు. అదే బాటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలను, కూలీలను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు లేవని,విద్యా, వైద్యం, ఉపాధి లాంటి కీలకమైన రంగాలకు తగిన నిధులు కేటాయించలేదని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న ఇండ్లకు, కొత్త ఇందిరమ్మ ఇండ్ల కోసం ఒక్క పైసా కూడా ఈ బడ్జెట్లో చూపలేదని విమర్శించారు. భూమిలేని వ్యవసాయ కూలీలను,కౌలు రైతులను




విస్మరించారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కూలీలు, పేదలు సంఘటితమై ఐక్యంగా ఉద్యమించాలు చేసి సాధించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, సల్లూరి కుమార్, కూకుట్ల చొక్కాకుమారి, కమిటి సభ్యులు అందెల జ్యోతి, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, మెతుకు అంజయ్య, బొల్లెపల్లి కిషన్, కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

## ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు

**భువనగిరి రూరల్ మార్చ్ 21 ప్రభాతవార్త**



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు.ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లింలు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ లు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేసి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. పార్టీలకతీతంగా నాయకులు, అధికారులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

---

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం**

**రామన్నపేట మార్చి 21 ప్రభాతవార్త**



గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం కోరారు. శనివారం స్థానిక రహదారి బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 22న బోనగిరి కేంద్రంలో ఏర్పాటు చేయనున్న క్రీడలను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభిస్తారని తెలిపారు. ఈ క్రీడలలో మండలం నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు కే లక్ష్మణ్, గాయకుడు రాహుల్ సిప్లిగంజి, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారుఈ కార్యక్రమంలో బిజెపి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు నకిరేకంటి మొగులయ్య, పార్టీ మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, నాయకులు పల్లపు దుర్గయ్య, అక్కనపల్లి సైదులు, జంగిలి సత్యనారాయణ, బట్టి రమేష్, చానకొండ మల్లికార్జున్, బాత్క నరేష్, ఏనూతుల సురేష్, దావునూరి అజయ్, బాసకర్ల నరేందర్ రెడ్డి, సుర్వి హరిబాబు, ముగ్గ నరసింహ, లింగస్వామి తదితరులున్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**గుండాల, మార్చి 21 ప్రభాతవార్త:**



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రాంతంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు దేశంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని ప్రార్థించారు. రంజాన్ ఆత్మీయతను ప్రతిబింబించేలా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్నేహభావాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పవిత్ర మాసం అందరికీ శాంతి, ఐశ్వర్యాలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఐక్యత, సోదరభావం సందేశాన్ని ప్రజలకు అందించారు.ఈ వేడుకల్లో సదర్ షాబుద్దీన్, గాయాసోద్దీన్, ఇమామ్ ఫెరోజ్, ఖలీల్, అన్వర్, షబ్బీర్, ఇర్ఫాన్, జలీల్, సిరాజ్, షరూఫోద్దీన్, బురాన్, కుతుబుద్దీన్, రిజ్వాన్, రహమత్, అల్తాఫ్, అన్సార్, ఇస్మాయిల్, సఫాన్, అజమ్, జహంగీర్, అబ్బాస్, నూరు, యాకూబ్, ఖాలిద్, వాజిద్, బాసిద్, ఆదిల్, బషీర్, ఉస్మాన్, మోయిస్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

---

## వేముల వీరేశంను కలసి శుభాకాంక్షలు

## తెలిపిన సర్పంచ్ భరత్

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 21**

తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్గా నియమితులైన నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశమును నార్కట్పల్లి సర్పంచ్ భరత్ మరియు మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేముల వీరేశం కు ప్రభుత్వ విప్గా బాధ్యతలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రంజాన్ పండుగ



**ఆత్మకూరు ఎం మార్చి 21 ప్రభాతవార్త.**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ముస్లిం ల పండగ రంజాన్ పర్వదిన సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉండి రంజాన్ పండుగ శనివారం నాడు మసీదు దగ్గర సర్పంచ్ బిసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్ కలిసి ఈద్ ముబారక్ తెలి పి అలింగణం చేసుకున్నారు. పవిత్రమైన రంజాన్ మాసం ఒక పొద్దులతో ముస్లిం సోదరి సోదరీమణులు ఉండి రంజాన్ పండగ నాడు కొత్త బట్టలతో జుమ్మా మసీదు గడ్డకు వెళ్లి ప్రార్థన చేసి నా అనంతరం అఖిలపక్ష పార్టీల నాయకులు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు బి సుచందర్ గౌడ్, జన్నాయి కూడా నగేష్ యాస లక్ష్మారెడ్డి పోతగాని మల్లేష్ గౌడ్ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ వార్డ్ మెంబర్లు ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పూర్ణగిరిలో ప్రత్యేక పూజలు చేసిన

## జిల్లా అదనపు జడ్జి ముక్తిదా

**భువనగిరి రూరల్ మార్చి 21 ప్రభాతవార్త**



జిల్లా అదనపు జడ్జి పి ముక్తిదా శనివారం భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామ పరిధిలోని సుదర్శన శ్రీ పూర్ణగిరి లక్ష్మీ ్మనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి, ఆలయ పూజారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇటీవల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా

## చేసిన వారిని సస్పెండ్ చేసిన కాంగ్రెస్.

**ఆత్మకూరు ఎం మార్చి 21 ప్రభాత వార్త.**

ఆలేరు నియోజకవర్గంలో నర్సాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే గాని సర్పంచ్ స్థానిక ఎన్నికల్లో పార్టీలో ఉంటూ వాటికి వ్యతిరేకంగా పనిచేసిన వారిని సస్పెండ్ చేసినామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి తెలిపారు శుక్రవారం నాడు ఆత్మకూరు ఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ముస్లింలకు తోఫా కిట్లు అందించిన ముస్లింలకు ఇవ్వలేదని పార్టీకి ఇంకా వ్యతిరేకంగా పనిచేయడంతో వారిని మాజీ సర్పంచ్ కావటి మచ్చగిరి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావటి నరేష్. కావటి సత్యనారాయణ, జక్కుల నరసయ్య లను ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసి గ్రామ శాఖ నుండి తీర్మానం చేసి తొలగించడమైనదని పార్టీ ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు జే వెంకటయ్య వెంకటరెడ్డి మండల నాయకులు ముద్దసాని సిద్ధులు గౌడ్, నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా రంజాన్ వేడుకలు

### శుభాకాంక్షలు తెలుపుకున్న హిందూ ముస్లింలు

**మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త**

ముస్లింల పవిత్ర మాసం రంజాన్ పురస్కరించుకొని శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. 30 రోజుల పాటు కఠిన ఉపవాసదీక్షలు చేసిన ముస్లింలు పండుగ పురస్కరించుకొని పట్టణంలోని బంగారు గడ్డ, వెంకటాద్రిపాలెం, అవంతిపురం ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని పండుగ నమాజ్ చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం మైనారిటీలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చిన్న పెద్ద తేడా లేకుండా



హిందూ ముస్లింలు ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి పక్ష బీ ఆర్ ఎస్ యువ నేత నల్లమోతు సిద్దార్థ ముస్లిం నాయకులతో కలిసి మైనారిటీలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.




# బీఆర్ఎస్ తోనే మైనారిటీల సంక్షేమం

**మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాత వార్త**

కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తోనే మైనారిటీల సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చైర్మన్ నల్లమోతు సిద్దార్థ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గా, అవంతీపురంలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవంతీపురం ఈద్గా అభివృద్ధి కోసం కేసీఆర్ సర్కార్ అవసరమైన నిధులను మంజూరు చేశారని, ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కార్ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, నేటికీ గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. ఆయన వెంట నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్



హమీద్ షేక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం పాషా, కౌన్సిలర్ మొహమ్మద్ ఇలియాజ్, సాధినేని శ్రీనివాస్ రావు, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్, సలీం, గయాజ్,శ్రవణ్, జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గా వద్ద మత పెద్ద మోలానా వలియుల్లా కు మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ఫైమొద్దీన్, మహబూబ్ అలీ ఖలీల్ దాబా యజమాని ముర్తుజా, హబీబ్,అజీజ్ ఉన్నారు.

# బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**గుండాల, మార్చి 21 ప్రభాతవార్త:**

గుండాల మండలంలోని బండకొత్తపల్లి నుంచి దేవరుప్పుల మండల కేంద్రం వరకు బీటీ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం సమర్పించారు.ప్రతిరోజూ విద్యార్థులు చదువు కోసం సూర్యాపేట, తిరుమలగిరి, జనగాం ప్రాంతాలకు ప్రయాణిస్తుండగా రహదారి దారుణ స్థితిలో ఉండటంతో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అత్యవసర అవసరాల నిమిత్తం వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత మంత్రితో చర్చించి రహదారి అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులు త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోపాల్ దాస్, రాములు, రాస్తాపురం చంద్రు, చీకటి ఉషా



ఉపేందర్, బాధే యాకమ్మసుధాకర్, బూర్గుల నర్సయ్య, బాదే శాంతమ్మ దానెలు, అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమిరెడ్డి, జైపాల్ రెడ్డి, సునీల్ రెడ్డి, ఉయ్యాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరాల సమస్యకు పరిష్కారం

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 21నార్కట్పల్లి**

పట్టణంలోని 9వ, 10వ వార్డుల్లో సంవత్సరాలుగా కొనసాగుతున్న మోరీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గుంతలమయం అయిన మోరీల కారణంగా పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, కారులో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, గత కొన్ని సంవత్సరాలుగా పలుమార్లు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి.ఈ సమస్యను స్థానికులు నార్కట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జరిపోతుల భరత్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి మోరీలో పేరుకుపోయిన పూడికను తొలగించే పనులను చేపట్టించారు.దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఈ సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువ సర్పంచ్గా భరత్ పనితీరును ప్రశంసిస్తూ, సమస్య ఉన్నప్పుడు వెంటనే స్పందించి పరిష్కారం



చూపుతున్నారని స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో 9వ, 10వ వార్డు సభ్యులు, వార్డు ఇంచార్జీలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.,,,,

# బుద్ధవనం ఓ అద్భుతం...

### మహారాష్ట్ర ఎన్నికల కమిషనర్ దినేష్ వామరే

**హాలియా ప్రభాతవార్త మార్చి 21**

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో ఉన్నటువంటి బుద్ధవనం ప్రపంచంలోనే అద్భుతమైందని మహారాష్ట్ర ఎన్నికల కమిషనర్ దినేష్ వామరే కొనియాడారు. శనివారం ఆయన కుటుంబ సమేతంగా నాగార్జునసాగర్ లోని బుద్ధవనం, నాగార్జునకొండ, డ్యాం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బౌద్ధులకు అత్యంత పవిత్రమైన బుద్ధవనం రాబోవు తరాలకు స్ఫూర్తిగానిలువనుందన్నారు.బుద్ధవనం సందర్శనలో భాగంగా చరితవనం, జాతకవనం, ధ్యానవనం స్థూపాలను సందర్శించి మహాస్థూపంలోని సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలను తెలిపే లఘు చిత్రాన్ని వీక్షి ంచారు. అనంతరం మహా స్థూపంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిలను వెలిగించారు. అంతకుముందు తహసీల్దార్ అనిల్ కుమార్ ప్రోటో కాల్ ఆఫీసర్ దండ శ్రీనివాసరెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర ఈసీఐఎల్ ప్రతినిధి సౌరబ్ లైజనింగ్ ఆఫీసర్లు సుధీర్ రెడ్డి, పాండు, అభిషేక్ ఎస్ఐ ముత్తయ్య గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# కమ్యూనిస్టు నేత కాశమ్మకు కన్నీటి వీడ్కోలు

**జాజిరెడ్డిగూడెం మార్చి 21 (ప్రభాత వార్త):**



సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు, తిమ్మాపురం గ్రామానికి చెందిన కామ్రేడ్ ఎల్లంల కాశమ్మ అనారోగ్యంతో మరణించారు. ఆమె మృతికి సిపిఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, కొలిశెట్టి యాదగిరి రావు, జాజిరెడ్డిగూడెం మండల కార్యదర్శి వజ్ర శ్రీనివాస్, నాగారం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, మండల కమిటీ సభ్యులు ఎల్లంల ఐలయ్య తదితరులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మల్లు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ కాశమ్మ చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివని అన్నారు. తిమ్మాపురం గ్రామంలో కమ్యూనిస్టు ఉద్యమానికి ఆమె చేసిన కృషి విశేషమని, మహిళా సంఘం నాయకురాలిగా ప్రజా సమస్యలపై పోరాడిన నాయకురాలని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము విజయ్, నిమ్మరకోటి అబ్బులు, మధ్య రాజయ్య, బిరవల్ల వీరరెడ్డి, బొల్లం గోపయ్య, బొల్లం జానయ్య, వజ్జ సైదులు, వజ్జ వెంకన్న, గ్రామస్తులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా సాయి తేజ

**జాజిరెడ్డిగూడెం మార్చి 21 (ప్రభాత వార్త):**



తెలంగాణ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా సాయి తేజ రింగును నియమించారు. గతంలో రాష్ట్ర కోఆర్డినేటర్గా విధులు నిర్వహిస్తూ సంస్థ కార్యకలాపాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లిన నేపథ్యంలో ఈ పదవిని ఆయనకు అప్పగించినట్లు సంఘం నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమించిన సంఘం అధ్యక్షుడు రింగు రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 21**

నార్కట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామపంచాయతీ ఆవాస గ్రామం గుమ్మల బావి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి వెంకట్రెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య,జిల్లా నాయకులతో కలిసి పరామర్శించారు. శనివారం వెంకటరెడ్డి దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వెంకట్ రెడ్డి కుమారులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, యాదగిరి రెడ్డి,శంకర్ రెడ్డి లను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి,ఉపసర్పంచ్ ఆమనగంటి జలంధర్ రెడ్డి, మాజీవార్డు సభ్యులు కొండేటి వేణు,వార్డు సభ్యులు కూకుట్ల శ్రీకాంత్,చీర యాదయ్య, వారాల సతీష్,వనం సతీష్, కట్టా సాయి తదితరులు ఉన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

## మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి



**హుజూర్ నగర్ రూరల్, మార్చి 21,ప్రభాతవార్త** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలోని మసీదులో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని జరిగిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. హిందూ సోదరులు, ముస్లిం సోదరులను అలయ్ బలాయ్ చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు మనకు సహనం, నియమం, దాతృత్వం వంటి విలువలను నేర్పు తాయన్నారు. ఎన్నో యేండ్ల నుంచి మతాలకతీతంగా సోదర భావంతో ఒకరి పండుగల్ని ఒకరు, ఒకరి సంప్రదాయాన్ని మరొకరు గౌరవిస్తూ ఎంతో సఖ్యతతో జీవించినటువంటి ప్రాంతం మనదన్నారు. గత 10 యేండ్లలో హిందువుల అభ్యున్నతి కోసం ఏ విధంగా కేసీఆర్ పాటుపడ్డారో మైనారిటీల అభ్యున్నతి కోసం కేసీఆర్ అంతే పాటు పడ్డారన్నారు. రంజాన్ పండుగ హిందూ, ముస్లిం అనే భేదాభిప్రాయాలు లేకుండా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, మసీద్ సదర్ సలీం , మైనార్టీ సోదరులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# మైనార్టీ సంక్షేమానికి ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈద్ ఉల్ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా హుజూర్ నగర్ పట్టణ పరిధి లోని ఈద్గా వద్ద శనివారం రంజాన్ పండుగ నమాజ్ అనంత రం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి అనంత రం ఆయన మాట్లాడు తూ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి నియోజక వర్గం లో ముస్లిం మైనార్టీ మహిళల సంక్షేమం కోసం షాది ముబారక్ పథకం, వివాహాల కోసం షాది ఖానాలు, ఈద్గా ల అభివృద్ధి కోసం లక్షల రూపాయలు ప్రత్యేక నిధులు కేటాయించారని తెలిపారు. సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లలో ముస్లిం మైనార్టీ పేదలకు ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం లో ఉపవాస దీక్ష లు ఉండి పండుగ జరుపుకుంటు న్న ముస్లిం కుటుంబాలకు ప్రత్యేక పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తస్నీరు మల్లికార్జునరావు, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్,కాంగ్రెస్ నాయకు లు ఎరగాని నాగన్న గౌడ్ అట్లూరి హరిబాబు, చిట్యాల అమర్నాథరె డ్డి, కే శ్రీనాథ్ ముస్లిం మైనార్టీ నాయ కులు మన్సూర్ అలీ, అజీజ్ పాషా, బాజీ వుల్లా, మజీద్ మేస్త్రి, బిక్కన్ షాప్ సైదా, అశ్రఫ్ అలీ జానీ పాషా షఫీ, మొయిన్, రహీం తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమికి సిద్ధం చేస్తున్న గోటి తలంబ్రాలు

గరిడేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఈనెల 27న శ్రీరామనవమి పండుగ సందర్భంగా నిర్వహించే సీతారామ కళ్యాణం కోసం మహిళా భక్తులు గోటి తలంబ్రాలను సిద్ధం చేస్తున్నారు. గత కొద్దిరోజులుగా మహిళా భక్తులు స్థానిక రామాలయంలో గోటి తలంబ్రాలను తయారు చేస్తున్నారు. ప్రతి ఏడాది శ్రీరామనవమి పర్వదినాన నిర్వహించే స్వామివారి కళ్యాణంలో మహిళా భక్తులు తయారుచేసిన గోటి తలంబ్రాలను ఉపయోగిస్తారు. దీనిలో భాగంగా శనివారం స్థానిక రామాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గోటి తలంబ్రాలను సిద్ధం చేశారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. మార్చి 21 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దర్గా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు



**పాలకీడు మార్చి 21, ప్రభాతవార్త** పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గా ఈద్గా వద్ద దర్గా ముజావార్ సయ్యద్ జానీ బాబా గ్రామ ముస్లిం యూత్ సహాయ సహకారాలతో ఈద్గా వద్ద మస్జిద్ ఇమామ్ షేక్ సలీమ్ మొజన్, షేక్ మస్తాన్ తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో డెక్కన్ సిమెంట్ నుండి, అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ నుండి వచ్చి ముస్లింలు గ్రామస్తులు ప్రార్ధన చేశారు.

# వైభవంగా రంజాన్ ప్రార్థనలు, వేడుకలు

మేళ్ళచెరువు మార్చి 21 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మేళ్ళచెరువులో మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం ముస్లిం కుటుంబాలు పవిత్ర రంజాన్ పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. అన్ని మసీదులలో, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు, వేడుకలు నిర్వహించారు. నిరుపేద కుటుంబాలకు అనేక రకాల సహాయ సహకారములను అందచేసారు. బంధుమిత్రులకు సేమియా పాలను వివిధ రకాల తీపి పదార్థాలను అందచేసారు. ఈ కార్యక్రమాలలో అన్ని గ్రామాల ముస్లీంమతపెద్దలు, అధిక సంఖ్యలో ముస్లీం కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవిష్ణుసహాస్రనామ పారాయణములు

**మేళ్ళచెరువు మార్చి 21 ప్రభాతవార్త:** స్థానిక శ్రీ గోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వర స్వామి ఆలయాలలో శనివారం సంధర్భముగా శ్రీవిష్ణుసహాస్రనామ పారాయణ ములు, కుంకుమార్చనలు, అభిషేకములు, ఆరాధనలు, హారతులు, దైవనామ స్మరణభజనలు, గుడిసేవలు వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన క్రిష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, బటర్ శేషుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో రంజాన్ వేడుకలు

**గరిడేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో రంజాన్ పండుగను శనివారం భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ప్రత్యేక నమాజ్‌లతో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించి, శాంతి, సామరస్యాల కోసం ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా మసీదులు సందడిగా క. చిన్నారుల నుంచి పెద్దల వరకు కొత్త దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పేదలకు జకాత్, ఫిత్రా రూపంలో సహాయం అందిస్తూ దాతృత్వాన్ని చాటుకున్నారు.



# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

మఠంపల్లి. మార్చి 21 ప్రభాతవార్త.



మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మండలంలోని రఘునాధపాలెం చౌటపల్లి బక్కమంతల గూడెం గుండ్లపల్లి వరదాపురం హనుమంతుల గూడెం, యాతవాకిళ్ళ,పెదవీడు, మండల కేంద్రంలోని ఈద్గా ల వద్దకు ముస్లిం సోదరులు ఉదయాన్నే చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు మత గురువులు తమ సందేశాన్ని అందించారు నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి రంజాన్ పండుగ రోజు దీక్షలు విరమించి ప్రత్యేక ప్రార్థనల చేశారు అనంతరం ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పేదవారికి పండ్లు అందజేశారు రంజాన్ పండుగ మత సామరస్యానికి శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీక అన్నారు ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకునాలని ప్రార్థనలు నిర్వహించినట్లు పలువురు తెలిపారు

# జాన్ పహాడ్ ఈద్గా వద్ద ముస్లింల నమాజ్



**పాలకీడు మార్చి 21, ప్రభాతవార్త** పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో ఈద్గా వద్ద మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని ముస్లింలు గుండ్లపహాడ్ నుండి వచ్చిన ముస్లిం సోదరులు అందరూ కలిసి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యన్ వి సుబ్బారావుపాల్గొన్నారు. ఆయనకు కు మస్జిద్ కమిటీ ఘనంగా సన్మానం చేశారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ రంజాన్ పండుగ అంటే ఎంతో భక్తి శ్రద్ధలతో ముప్పై రోజులు కఠినమైన ఉపవాసాలు ఉంటూ అల్లా కోసం ఇఫ్తార్ విందులు, సహరిలు, దానా ధర్మాలు ఫిత్రాలు చెల్లించడం చెయ్యడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఇమామ్ సాబ్, హిదాహితుల్లా, మోజన్ షేక్ బాలసైద మస్జిద్ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు కేసీఆర్: పల్లె సంతోష్ గౌడ్.



.. రాజాపేట మార్చి 21 ప్రభాతవార్త

కాళేశ్వరం నుండి గోదావరి నీళ్లను మల్లన్న సాగర్ ద్వారా రాజాపేట మండలం రఘునాథపురం చెక్ డ్యామ్ నిండి పారుతున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ల చిత్రపటానికి శనివారం రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, గ్రామ రైతులు పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతంగా ఉన్న గ్రామం ప్రస్తుతం గోదావరి జలాలతో పారుతుంది అంటే దానికి ఒకే ఒక్క కారకుడు అపర భగీరథుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావని ఆయన దృఢ సంకల్పంతోనే గోదారి జలాలు సహకారం జరిగిందని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టకముందు ప్రాంతమంతా కూడా ఎడారిగా మారి కనీసం పాడి పశువులకు మంచినీరు దొరకలేదని ఒక్క ఎకరా కూడా పారే పరిస్థితి లేదని అన్నారు.

అంతేకాకుండా బిక్కేరు వాగు పై మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో అనేక చెక్ డ్యాములు నిర్మించడం వల్ల భూగర్భ జలాలు పెరిగాయని ఈ ప్రాంత రైతులు కేసీఆర్ కి జీవితాంతం రుణపడి ఉంటారని కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని తప్పుడు ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి వరప్రధానిగా మారిందని తెలుసుకోవాలని ఎద్దేవ చేశారు. ఇది కేవలం టిఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యమైందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక తట్టెడు మట్టి కూడా కాళేశ్వరంలో తీయలేదని ఆ ప్రాంత రైతులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు వార్డు మెంబర్లు ఎర్ర మల్లేష్ తుంగ అక్షయ్ కుమార్ తుంగ సతీష్ నాయకులు కలకుంట్ల పోచయ్య కటకం చిన్న వెంకటేశం కుందనపల్లి నరసింహులు బత్తిని పరుశరాములు బత్తేమ్ సిద్ధిరాములు తుంగ నగేష్ బొద్దుల శ్రీకాంత్ పిట్టల వెంకటేశం బత్తెం నాగరాజు కటకం పృథ్వీరాజ్ ఎడ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ బాపూజీ రజక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఆలేరు, మార్చి 21 ప్రభాతవార్త :

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ బాపూజీ రచక సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మామిడాల బాలమల్లేష్, ఉప అధ్యక్షులు మామిడాల అంజయ్య, మామిడాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి మామిడాల బాబు, మామిడాల భానుచంధర్, కోశాధికారి మామిడాల సాగర్, సహాయ కార్యదర్శి ఎదునూరి భాస్కర్, కులం పెద్దమనిషులు :మామిడాల సోమరాజు, బండి బాలరాజు, డైరెక్టర్లుగా నిమ్మల రాజయ్య, బండి శంకర్, గజం సాయిలు, మామిడాల శంకర్, మామిడాల, అంజయ్య, మామిడాల.భానుచంధర్, జీడిగారి నాగరాజు, మామిడాల మల్లేష్,మామిడాల యాదగిరి, రేణికుంట అంజయ్య, అమ్మగారి బాలయ్య, ఎదునూరి భాస్కర్, కలకోటి నర్సింహులు,మామిడాల గణేష్,మామిడాల భాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ. అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో సంఘం మాజీ అధ్యక్షులు మామిడాల నర్సింహులు, మామిడాల సోమయ్య, మరియు మామిడాల అంజయ్య మామిడాల బిక్షపతి మామిడాల మైసయ్య, తదితరులు పాల్గొన్నారు

# నమిల మహేందర్ గౌడ్ దంపతులను సత్కరించిన ప్రముఖులు......

.. రాజాపేట, మార్చి 21 ప్రభాతవార్త

రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దంపతులను పలువురు ప్రముఖులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఉద్యోగులు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా వివాహ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఆయన స్వగృహంలో కేక్ కట్ చేయించి శాలువాలో పూలదండలు ప్రత్యేక బహుమతులతో సత్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు తయ్యాబలి మిగిలిన ముస్లిం సోదరులు, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, డాక్టర్ చింతల రవి దంపతులు, పుంటికూర మహేష్, రేగు సిద్ధులు గోలనకొండ బిక్షపతి, ఆంజనేయులు, పొట్టబత్తిని వెంకటేశం, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, ఎక్కలదేవి వెంకటేశం, పెంట సత్యం తదితరులు ఉన్నారు. జర్నలిస్టులకు చేనేత శాలువాలతో నమిల మహేందర్ గౌడ్ దంపతులు సత్కరించారు.

## ప్రశాంతత ౦... ఆందోళన ౧౦౦

### గురుకులాలలో పని చేసే తాత్కాలిక ఉపాధ్యాయుల మనోవేదన

రాజాపేట: మార్చి 21 ప్రభాతవార్త

గురుకులంలో తాత్కాలిక ఉపాధ్యాయుల రాశి ఫలాల చిత్రం వైరల్ గా మారినది. శ్రీ పరాభవ నామ సంవత్సర గురుకుల ఉపాధ్యాయుల రాశి ఫలాలు ఈ విధంగా ఉన్నాయని సిబ్బంది షేర్ చేస్తున్నారు. రాజపూజ్యం 0, అవమానం పుష్కలం, బోధన పనులు 2, బోధనేతర పనులు 15, సెలవులు 4, సెలవు డ్యూటీలు 8, ఈవినింగ్ స్టడీలు 5, నైట్ స్టేలు 10, ప్రశాంతత 0, ఆందోళన 100 అని షేర్ చేసుకుంటున్నారు. ఉగాదికి అందరూ వారి రాశి ఫలాలు చూసుకుంటే మనం ఈ రాశి ఫలాలతో బతికీడుస్తున్నామని వారి ఆందోళన బయట పెట్టుకుంటున్నారు.

# మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

తుర్కపల్లి, మార్చి 21 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు, గ్రామస్తులతో కలిసి ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు ముస్లిం సోదరుల తరఫున దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీతారాజు, ఉప సర్పంచ్ ధరావత్ మంగ్యా నాయక్, మాజీ సర్పంచ్ హరినాయక్, పనగట్ల సుదర్శన్, వార్డు సభ్యులు లెంకల రంజిత్, వనగట్ల లక్ష్మణ్ ,అన్నారం రాజు, ముస్లిం సోదరులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



తుర్కపల్లి, మార్చి 21 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామంలో శనివారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధుల నుండి ఐదు లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనె జహంగీర్ ,మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, వార్డు సభ్యులు లింగాల సత్యం ,బండారి స్వప్న కుమార్ , తుటి సుమలత మహేష్, గోధుమ కుంట మధు, కొండ పాండు, రవి కిరణ్, గ్రామస్తులు వల్లపు అంజయ్య, రాగుల బాల నర్సయ్య, కొండ ప్రవీణ్, బోసు కృష్ణ, సింగం ప్రభాకర్, డొంకెన ప్రభాకర్ పాల్గొన్నారు




# రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా సందర్శించిన డీఎంహెచ్ ఓ బృందం

రాజాపేట, మార్చి 21 ప్రభాతవార్త



రాజాపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుమన్ కళ్యాణ్ బృందం ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని పరిసరాలను రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో నేరుగా మాట్లాడి తగు సూచనలు ఇచ్చారు. డాక్టర్ మోసెస్ రాజ్ ద్వారా ఓపి, గర్భిణీలు డెలివరీలు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో వసతుల వివరాలు ఖాళీల సంఖ్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట పిహెచ్సి డాక్టర్ మోసెస్ రాజ్ తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నేతకు నివాళి

రాజాపేట మార్చి 21 ప్రభాతవార్త

రాజపేట మండలంలో బేగంపేట గ్రామంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు పాపమ్మల నరసయ్య మృతి చెందగా శనివారం సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాపం నరసయ్య పార్టీక దేహానికి ఎర్రబట్ట కప్పి జోహార్లతో నివాళులర్పించారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ నరసయ్య లేని లోటు సిపిఐ పార్టీకి తీరం లోటు అని అన్నారు. పార్టీ లో ఉండి ఎన్నో ఉద్యమాలు చేశారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూలపోచయ, ఏ టి సి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబు పేట వెంకటయ్య, సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, దేవి సత్తయ్య, సీనియర్ నాయకులు జిల్లా వెంకటయ్య, జిల్లా బాలరాజు, గుర్రం రాములు మానుపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు



రాజపేట, మార్చి 21, ప్రభాతవార్త

రాజాపేటమండలంలోని బసంతాపురం గ్రామంలో నల్లా నీటి ఎద్దడి నివారణకు సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి చర్యలు మొదలు పెట్టారు. శనివారం మసీదు దగ్గర ఉన్న బోరులో, ఎస్సీ కాలనీలో ఉన్న బోరులో రెండు బోర్లలో రెండు ఫాల్కన్ కంపెనీ కొత్త మోటర్లు, కొత్త స్టార్టర్ ప్యానెల్ బాక్సులు బిగించి గ్రామంలోని నీటి కొరత రాకుండా చూస్తామన్నారు. ఉప సర్పంచ్ గుల్లపల్లి రాజు గౌడ్, వార్డు మెంబర్లు మెండు ఉపేందర్ రెడ్డి, వడ్లకొండ రాములమ్మ, గంధ మల్ల కవిత, ములకలపల్లి రమేష్, వడ్లకొండ మాధవి మెండు భాస్కర్ రెడ్డి,మెండు మధుసూదన్ రెడ్డి, మెండు ప్రశాంత్ రెడ్డి ,సాయికుమార్ రెడ్డి, వడ్లకొండ సురేష్, ననబోలు రాజి రెడ్డి, గుల్లపల్లి వినయ్, వడ్లకొండ మహేష్, ములకలపల్లి సాయిరాం పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ అణగారిన వర్గాల అభ్యున్నతికితన జీవితాన్నే అంకితం చేసిన మహానుభావుడు

**తుంగతుర్తి. మార్చి 21. ప్రభాతవార్త**

సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి దళితుల హక్కుల కోసం మహనీయులు మహాత్మ జ్యోతి రావు పూలే బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషిని ఎమ్మెల్యే మందుల సామేలు కొనియాడారు. శనివారం మండల పరిధిలో ని గొట్టిపర్తి గ్రామంలో అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహనీయుల ఆలోచనలు ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని, సమాజంలో ఐక్యతను పెంపొందించాలని పిలుపునిచ్చారు.జ్యోతిరావు ఫూలే మహిళా విద్య, కులవ్యవస్థ నిర్మూలనలో కీలక పాత్ర పోషించగా, బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడిగా నిలిచారని పేర్కొన్నారు.పూలే చూపిన విద్యా దీపం.. జగ్జీవన్ రామ్ చూపిన సమానత్వ మార్గం.. ఇవే మనకు దిక్సూచులనీ ఎమ్మెల్యే ఘాటైన సందేశం ఇచ్చారు. సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం ఆగకూడదని పిలుపునిచ్చారు. అనంతరం అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడోత్సవాలను, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న గ్రామ సర్పంచ్ చిలకల మంజుల వెంకన్న, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,అరుంధతి యువజన సంఘం



అధ్యక్షులు చింతకుంట్ల పరమేష్, చింతకుంట్ల మిట్టల్ ,ఉప సర్పంచ్ శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, పాశం అజయ్ కుమార్, గౌరవాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న(బిల్డర్), మందుల నరేష్, చింతకుంట్ల పరమేష్ (బాబు), సభ్యులు మందుల పరమేష్, చింతకుంట్ల సైదులు, మాచర్ల ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి, సుంకరి జనార్ధన్, సంవిధాన్ మండల కోఆర్డినేటరమాచర్ల అనిల్ వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**తిరుమలగిరి మార్చి 21 ప్రభాతవార్త**

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామేలు అన్నారు. తిరుమలగిరి కేంద్రంలో శుక్రవారం నాడు ఆ రంజాన్ పండుగ సందర్భంగా కుల మతాలకు అతీతంగా రంజాన్ పండుగను చేసుకోవాలని ఆయన అన్నారు మత వేరైనా అందరం మనుషులం ఒక్కటే అని ఆయన చెప్పారు రంజాన్ మాస ప్రారంభం నుండి 30 రోజుల వరకు ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేసి ఈనాడు ఉపవాస దీక్షలు విరమించి రంజాన్ వేడుకలను నిర్వహించుకుంటున్నారని ఇలాంటి పవిత్ర మాసంలో ఉపవాసాలు ఉంటే ఎంతో పుణ్యం వస్తుందని ఆయన అన్నారు కుల మత లకు అతీతంగా ఈ పండుగను జరుపుకుంటారని ఆయన చెప్పారు ఈ సందర్భంగా మహమ్మద్ సలీం ఇంట్లో శుక్రవారం నాడు రంజాన్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా వచ్చి పాయసాలను స్వీకరించారు ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ



సభ్యులకు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ కార్యనిర్వాహక అధ్యక్షులు జమ్మిలాల్ కౌన్సిలర్ భక్తుల శ్రీనివాస్ తిరుమని యాదగిరి కేసిడి కవిత వెంకటరెడ్డి కన్యబోయిన మల్లయ్య అంజి సర్పంచులు బోయపల్లి కృష్ణయ్య కొమ్ము సోమన్న కందుకూరు లక్ష్మయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మందుల సామేల్‌పై దాడిని ఖండించిన బీఎస్పీ నాయకులు

**జాజిరెడ్డిగూడెం మార్చి 21 (ప్రభాత వార్త):**

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌పై బీజేపీ నాయకులు చేస్తున్న దాడులను ఖండిస్తూ అర్వపల్లి మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తుంగతుర్తి అసెంబ్లీ అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన ఎమ్మెల్యేపై దాడులు చేయడం తీవ్రంగా ఖండించదగ్గ చర్య అని పేర్కొన్నారు. మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఎమ్మెల్యే ఇప్పటికే క్షమాపణ చెప్పినప్పటికీ దాడులు కొనసాగించడం అన్యాయమని అన్నారు.బీజేపీ నాయకులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నారని ఆరోపిస్తూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మత



విద్వేషాలను రెచ్చగొడుతున్న నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించాలని కోరారు. ఇకపై బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలపై ఎక్కడైనా దాడులు జరిగినా బీఎస్పీ తీవ్రంగా ఖండిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షుడు వేముల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఇందనూరు యాదగిరి, అర్వపల్లి మండల అధ్యక్షుడు శతకోటి కోటి తదితర నాయకులు పాల్గొన్నారు.

## చాంపులాల్ స్వామి జాతరకు వ్యాపార హక్కుల బహిరంగ వేలం

**.సూర్యాపేట,మార్చి 21 (ప్రభాత వార్త) :**

సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలోని పులితండ (గుడితండ) గ్రామపంచాయితీ పరిధిలో శ్రీశ్రీశ్రీ చాంపులాల్ స్వామి జాతర సందర్భంగా ఈ నెల 23న ఉదయం 10:30 గంటలకు గ్రామపంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో వేలం జరుగుతుందని గ్రామ సర్పంచ్ ధరావత్ సుశీల రమేష్ తెలిపారు. 2026 ఏప్రిల్ 2, 3 తేదీల్లో జరిగే జాతరలో వివిధ వ్యాపార హక్కులను కేటాయించేందుకు తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం2018తో పాటు సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ వేలం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.ఈ వేలంలో తలనీలాల సేకరణ, మిఠాయిల విక్రయం, వరిపేలాలు (బొంగులు), కొబ్బరికాయల విక్రయం వంటి నాలుగు విభాగాలపై హక్కులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రతి విభాగానికి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు డిపాజిట్ నిర్ణయించబడిందని చెప్పారు. ఆసక్తి గల వ్యాపారులు డిమాండ్ డ్రాఫ్ట్ లేదా నగదు రూపంలో డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చని సూచించారు.వేలంలో పాల్గొనదలచిన వారికి గ్రామపంచాయితీకి ఎలాంటి బకాయిలు లేకపోవాలని, డీడీలు పంచాయితీ కార్యదర్శి పేరిట తీయాలని నిబంధనలు స్పష్టం చేశారు. వేలంలో అత్యధిక ధర చెప్పిన వారికి హక్కులు కేటాయించబడతాయని తెలిపారు. ఎంపికైన వారు వెంటనే మొత్తం మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని, లేకపోతే వేలం రద్దు చేసే అధికారం పంచాయితీకి ఉంటుందని పేర్కొన్నారు.ఇతర వివరాల కోసం గ్రామపంచాయితీ కార్యాలయంలో (99899 69177) సంప్రదించాలని సర్పంచ్ కోరారు.

## రాములమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 21**

నకిరేకల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ యాతాకుల అంజయ్య మాతృమూర్తి యాతాకుల రాములమ్మ శనివారం అకాల మరణం చెందారు. పారి స్వగ్రామమైన కడపర్తి గ్రామంలో ఉంచినటువంటి రాములమ్మ భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల శివరాం ప్రసాద్,ప్రధాన కార్యదర్శి చింతరాజు, భువనగిరి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చింత లక్ష్మణ్, సీనియర్ నాయకులు చెన్నారం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## శూద్ర సేన మహిళా సంఘం బ్లాక్ మెయిల్ రాజకీయాలను ఖండించండి

**తిరుమలగిరి మార్చి 21 ప్రభాతవార్త.**



శూద్ర సేన మహిళా సంఘం బ్లాక్ మెయిల్ రాజకీయాలను ఖండించాలని సి.పి.ఐ (ఎంఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శూద్ర సేన మహిళా సంఘం మార్చి రెండవ తారీకు నుండి పదవ తారీకు వరకు సోషల్ మీడియాలో కమ్యూనిస్టు పార్టీల పైన, ముఖ్యంగా మా పార్టీ పైన తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారని, అవి బ్లాక్ మెయిల్ రాజకీయాలని ఆయన అన్నారు. వారు ఆరోపించిన కారణాలపై చర్చకు మేము సిద్ధమా అని ఆయన సవాల్ చేసినారు. వారు చేసిన ఆరోపణలకు చర్చకు మేము సిద్ధం అది తిరుమలగిరిలో కానీ ఎక్కడైనా స్థలం మీరే నిర్ణయించండి. మీరు చేసిన ఆరోపణలను నిరూపించగలగాలి లేదా బహిరంగ క్షమాపణ చెప్పాలి అని ఆయన అన్నారు. ఎదుగుతున్న పార్టీ తీరును చూసి ఓర్వలేకనే ఈ ఆరోపణలు చేసినారని ఆయన అన్నారు. మీరు చేసిన ఆరోపణలు నిరూపించకున్నా, బహిరంగ క్షమాపణలు చెప్పకున్నా, మేం తీసుకోబోయే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కావలసి వస్తుందని ఆయన వారిని హెచ్చరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది

**నూతనకల్.. మార్చి 21 ప్రభాతవార్త.**



.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మొగుళ్ల వెంకన్న అన్నారుశనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన ముఖ్యమైన హామీలలో చాలా వరకు అమలు కాలేదని అన్నారు. రైతులకు పూర్తి రుణమాఫీ, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం వంటి వాగ్దానాలు ఇప్పటికీ అమలు కాలేదని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని, కేవలం మాటలకే పరిమితమైందని వెంకన్న విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కూడా నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రైతుబంధు పథకంతో రైతులను పూర్తిగా మోసం చేశారని పెండింగ్లో ఉన్న రైతుబంధు కూడా రైతు ఖాతాలో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అర్వపల్లిలో ఘనంగా రంజాన్ పర్వదినం

**జాజిరెడ్డిగూడెం మార్చి 21 (ప్రభాతవార్త):**



అర్వపల్లి మండలంలో రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకు న్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించిన అనంతరం ఉదయం మసీదుల్లో ప్రత్యేక నమాజులు నిర్వహించి అల్లాహ్‌కు ప్రార్థనలు చేశారు.పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావంతో పండుగను జరుపుకున్నారు. సన్నిహితులకు సేమియాలు పంచి మత సామరస్యాన్ని చాటుకున్నారు. పేదలకు జకాత్, ఫిత్రా రూపంలో సహాయం అందిస్తూ దాతృత్వాన్ని ప్రదర్శించారు. రంజాన్ పర్వదినం ఐక్యత, సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుందని మత పెద్దలు తెలిపారు.

# దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి: బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట మార్చి 21 (ప్రభాతవార్త ):





భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట గ్రౌండ్స్ లో 21నుండి 23వరకు నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ బీర్ల ఐలయ్య, కల్లూరు ధర్మేంద్ర లు ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు అమర వీరుడు భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. భగత్ సింగ్ యువతకు ధైర్యం, త్యాగం, దేశభక్తి యొక్క ప్రతీక అని,ఆయన చూపిన మార్గం మనకు నేటికీ ప్రేరణ అని అన్నారు. నేటి యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడంతో పాటు సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలన్నారు. భారతదేశ అభివృద్ధిలో యువతే ప్రధాన శక్తి అని, యువత సృజనాత్మక శక్తిని దేశ నిర్మాణానికి వినియోగించాలన్నారు. ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆయన అన్నారు. ఇది కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాదని , దేశ భవిష్యత్తుకు కూడా ప్రమాదకరమన్నారు. అందువల్ల యువత ఈ మాదకద్రవ్యాల బారిన పడకుండా దూరంగా ఉండాలన్నారు . అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోరాటస్ఫూర్తిని పెంచుతాయని . భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా యువత సామాజిక చైతన్యంతో ముందుకు రావాలన్నారు. నిరుద్యోగం, అన్యాయం, అవినీతి, మాదకద్రవ్యాల వంటి సామాజిక సమస్యలపై పోరాడే శక్తిగా యువత ఎదగాలన్నారు .ఈ క్రికెట్ టోర్నమెంట్ కేవలం క్రీడా కార్యక్రమం మాత్రమే కాదని, యువతను చైతన్యపరిచే ఒక ఉద్యమన్నారు. కాబట్టి ప్రతి యువకుడు క్రీడలను ప్రోత్సహిస్తూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, సీపీఐ యాదాద్రి జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ,సీపీఐ మండల కార్యదర్శి కళ్లేపల్లి మహేందర్,సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి, కౌన్సిలర్ బబ్బురి శ్రీధర్,7వ వార్డు కౌన్సిలర్ పెల్లిమల్లి లావణ్య శ్రీధర్, పేరబోయిన బంగారి, గోరేటి రాములు, పేరబోయిన పెంటయ్య , గాదెగాని మాణిక్యం, సీపీఐ మోటకొండూర్ మండల కార్యదర్శి, అనంతుల నరసింహ , ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్, ఎర్ర అశోక్, తోటకూర శేఖర్, కంబాల నరసింహ, మహేష్ మరియు 16 జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి



తుర్కపల్లి,మార్చి 21 ప్రభాతవా ర్త

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభను వెలికి తీయడం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు దోహదపడతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి క్రీడాకారులు పాల్గొనాలని అన్నారు.ఈనెల 22న భువనగిరి జూనియర్ కళాశాలలో జరిగే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, కేంద్ర సహాయ మంత్రి బి ఎల్ వర్మ, పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ కె లక్ష్మణ్, ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లీ గంజ్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ క్రీడోత్సవాన్ని విజయవంతం చేయడానికి అందరు పాల్గొని క్రీడాకారులను చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ,సీనియర్ నాయకులు యాట పెంటయ్య కందుకూరి చిన్న చలమయ్య జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, యువ మోర్చా జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, గుండెబోయిన మల్లేశం, పిడుగు లక్ష్మణ్, పాల్గొన్నారు

# భక్తులను అలరించిన నాట్య ప్రదర్శన



యాదగిరిగుట్ట మార్చి 21 (ప్రభాతవార్త):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం లో ప్రతి శని ఆదివారాలలో భక్తులను ఆహ్లాదపరిచే కార్యక్రమం సాంస్కృతిక విభాగంలో భాగంగా శనివారం హైదరాబాదుకు చెందిన వెంపటి చిన్న సత్యం కూచిపూడి నృత్యనికేతన్ కళాకారులచే చేసిన కూచిపూడి నృత్యం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. స్వామి అమ్మవాలను దర్శించుకుని వచ్చిన భక్తులకు ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో సేద తీర్చే విధంగా ఉన్నాయని భక్తులు తెలిపారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తూ కొంతమంది భక్తులు తమ వెంట తెచ్చుకున్న స్వామివారి ప్రసాదాలను తింటూ ఈ కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. అదేవిధంగా చిన్నారులు చేస్తున్న నాట్య ప్రదర్శన కొంతమంది చిన్నారులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని భక్తులు తెలిపారు.

# యాదగిరిగుట్టలో భక్తురాలికి తృటిలో తప్పిన ప్రాణాపాయం

యాదగిరిగుట్ట మార్చి 21 (ప్రభాతవార్త ):



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసిం హస్వామి వారి ఆలయానికి వచ్చి తిరుగు ప్రయాణం అవుతున్న భక్తురాలికి ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పినట్టు అయింది. నార్సింగ్‌కు చెందిన అనిత నిన్న సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి యాదగిరిగుట్ట దేవాలయానికి వచ్చారు. శనివారం ఉదయం ఉదయం శ్రీస్వామి అమ్మవార్లను దర్శనం చేసుకొని తిరిగు ప్రయాణంలో కొండపైన బస్టాండ్‌లో బస్సు ఎక్కడానికి వెళ్తుండగా బస్సు ముందుకు కదిలింది.దీంతో వెనుక టైర్ కింద భక్తురాలు పడటంతో కొద్దిలో పెను ప్రమాదం తప్పింది బస్సు వెనుక టైరు కింద కాలుకు పడటంతో కాలుకు తీవ్ర రక్తస్రావం అయింది. దీంతో భక్తురాలిని భువనగిరి జిల్లా కేంద్రం ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడి వైద్యుల సలహా మేరకు గాంధీ ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు.

# ప్రజల ఇష్టానుసారమే ప్రజా పాలన ఉంటుంది...



చండూరు, మార్చి21, ప్రభాతవార్త:

మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్డు పనులు పూర్తయ్యాయి.రోడ్డుకి ఇరువైపుల ఉన్న షాప్‌లముందు మెట్లను,ర్యాంపులను నిర్మించుకోకుండా మట్టిని షాపుల యజమానులు పోసుకొన్నారు.ఇలాంటి మట్టి రోడ్డు మీదికి వచ్చి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా షాపుల యజమానులు మట్టిని తొలగించి మెట్లను,రాంపులను ఒక ఫీట్‌లోపు వచ్చే విధంగా కట్టుకోవాలని మున్సిపల్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,మున్సిపల్ కౌన్సిలర్‌లు ప్రతి షాప్,షాపు తిరుగుతూ యజమానులకు సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుతూ,సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ప్రజల వద్దకే వెళ్లి, పరిసరాలను ఎవరికివారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.అదేవిధంగా షాప్‌లవద్ద అందరూ డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసుకోవాలని,చెత్తను చెత్తతొట్లలో మాత్రమే వేసి మున్సిపాలిటీ ట్రాక్టర్ వచ్చినప్పుడు చెత్తను ట్రాక్టర్లు కూడా వేయాలని తెలిపారు.ప్రతి షాప్ ముందు యజమానులు ఎవరికి వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.అదేవిధంగా నందిహోమ్స్ లోని నర్సరీలో పెంచుతున్న నర్సరీ మొక్కలను పరిశీలించారు.వర్షాకాలంలో మున్సిపాలిటీ ప్రజలకు మొక్కల్ని ఇచ్చి,పెంచే విధంగా కృషి చేస్తామన్నారు.డంప్ యార్డును , అంబేద్కర్ పార్క్,నేతాజీ పార్కులను సందర్శించి,మునుగోడురోడ్‌లో ఉన్న నేతాజీ పార్క్‌ను మున్సిపాలిటీ ప్రజలు వాకింగ్ చేయడానికి ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న,బుషిపాక వాసు,కటకం రమేష్,మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కల్లెట్ల మారయ్య,ఐతరాజు మల్లేష్,బోడ వెంకటేశం,కారింగ్ రామ్మూర్తి,సరికొండ వెంకన్న,బోడ విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్‌పిగా మండలానికి గుర్తింపు తీసుకురావాలి

తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త

శిక్షణ పూర్తయ్యాక విధి నిర్వహణలో తల్లాడ మండల ప్రతిష్ఠ పెంచేలా విధులు నిర్వర్తించాలని తల్లాడ మేజర్ పంచాయితీ, మల్లారం సర్పంచ్‌లు పెరిక నాగేశ్వరరావు, కటికి కిరణ్‌కుమార్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, కర్నాటి లక్ష్మారెడ్డి, ఎర్రి నర్సింహారావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. డిఎస్‌పిగా శిక్షణ పొందుతున్న చింతా రాహుల్‌ను అభినందించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రూప్ 1కు ఎంపికై డిఎస్‌పి ఉద్యోగం పొంది ఏడాది పాటు శిక్షణ పొందుతూ తల్లాడ రాగా, పలువురు అభినందించారు.

# స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్సీ నవీన్ రావు



యాదగిరిగుట్ట మార్చి 21 (ప్రభాతవార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శనివారం ఉదయం ఎమ్మెల్సీ నవీన్ రావు స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికి గర్భాలయంలో ని స్వామి అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు వేద పండితులు కలిసి ఘనంగా ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు, మాధవాచార్యులు వజ్జల లక్ష్మణాచార్యులు, ఆలయ అధికారులు ఏఈఓ రఘు తదితరులు పాల్గొన్నారు.

# గోనె సంచులను పరిచి ధాతృత్వాన్ని చాటుకున్న భక్తుడు

యాదగిరిగుట్ట మార్చి 21 (ప్రభాతవార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానంలో స్వామి అమ్మవార్ల ను దర్శించుకునే భక్తులకు సహాయం చేయాలని ఉద్దేశంతో హైదరాబాద్ కు చెందిన రామచంద్రారెడ్డి అనే భక్తుడు మెట్లపై గోనె సంచులను పరిచి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. కొండపైకి మెట్ల మార్గం ద్వారా నడిచి వెళ్లే భక్తులకు వేసవికి కాళ్లు కాలకుండా ఉండేందుకు తనకు తోచిన సహాయం చేస్తున్నానని భక్తుడు రామచంద్రారెడ్డి తెలిపారు. కొంతమంది దాతల సహాయంతో ఈ గోనెసంచులను సేకరించాలని వాటిని ఈ విధంగా ఉపయోగించే భాగ్యం తనకు కలిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రామచంద్ర రెడ్డి చేస్తున్న సహాయా నికి కొండపై మెట్ల మార్గం ద్వారా వెళ్లే భక్తులు ధన్యవాదాలు తెలిపారు.

## అనంత స్వర్ణగిరిలో ఘనంగా తలంబ్రాల కార్యక్రమం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 21



నల్గొండ జిల్లాలోని నార్కెట్‌పల్లి మండలం చిన్నతుమ్మలగూడం సమీపంలోని అనంత స్వర్ణగిరి శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి దేవాలయం మరియు శ్రీ మహాలక్ష్మీదేవి అమ్మవారి దేవాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు శనివారం నిర్వహించిన కార్య క్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్ర మాస శుద్ధ తృతీయ శనివారం సందర్భంగా సాయంత్రం 5:15 గంటలకు స్వామివారి సన్నిధిలో తలంబ్రాలు వల్లించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రఅధ్యక్షులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేముల వీరేశం నియామకం దళిత జాతికి గౌరవం

: కత్తుల స్వామి మాదిగ



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 21** తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్‌గా నియమితులైన నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు మండలంలోని ఎల్లారెడ్డి గూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కత్తుల స్వామి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నకిరేకల్ శాసన సభ్యుడిగా ప్రజలకు సేవలందిస్తున్న వేముల వీరేశం ను ప్రభుత్వ విప్‌గా నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ నియామకం దళిత జాతికి దక్కిన అరుదైన గౌరవమని పేర్కొన్నారు. అలాగే ఈ నియామకానికి కారణమైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వేముల వీరేశం నాయకత్వంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని, పార్టీ బలోపేతానికి ఆయన కృషి కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 21



అతి పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక మసీదు వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్, మాజీ ఎంపీటీసీల పురం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాసరెడ్డి, మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పర్వదినం మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి, పరస్పర ప్రేమ, ఐక్యతను మరింత బలపరచే పర్వదినమని అన్నారు. ఈ పవిత్ర సందర్భం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెగూడెంలో రంజాన్ వేడుకలు.. ముస్లింల ఈద్ ప్రార్థనలు

చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ముస్లిం సోదరులు శనివారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం పెద్దలు ఖురాన్ సూక్తులను బోధిస్తూ శాంతి, సౌభ్రాతృత్వ సందేశాలను తెలియజేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ ముస్లిం సోదరులను మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామంలో అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించడం గర్వకారణమని అన్నారు. ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు సమాజానికి మంచి విలువలను నేర్పిస్తాయని, పరస్పరం గౌరవించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జుంజు రాజు, వార్డు సభ్యురాలు లడే అనిత, శ్రీనివాస్, లడే రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వేములను కలిసి.. శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :



తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్‌గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల మాధవి నకిరేకల్ లోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఎమ్మెల్యేకు తగిన గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు వెంకటేష్, మాజీ వార్డు సభ్యుడు మెట్టు నాగశంకర్, వలిగొండ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్యే వేముల వీరేశంకు శుభాకాంక్షలు

**చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రభుత్వ విప్‌గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను శనివారం తెలంగాణ కుమ్మర సంఘం నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యుడు, చిట్యాల శ్రీభవాని సహకార సంఘం ఉపాధ్యక్షుడు కంభంపాటి సతీష్ నకిరేకల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రభుత్వ విప్ పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలు

గరిడేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :





గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన భానోత్ నాగేశ్వరరావు, తన కుమారుడు జ్ఞానేశ్వర్ తో మోటార్ సైకిల్ పై రేగుల గడ్డ తండ నుంచి వస్తూ కీతవారిగూడెం యూటర్న్ వద్ద హుజూర్నగర్ నుంచి మిర్యాలగూడ వైపుకు వెళుతున్న కారు ఢీకొనడంతో మోటార్ సైకిల్ పై ఉన్న తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన నాగేశ్వరరావు, జ్ఞానేశ్వరను 108 లో హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గాయపడిన ఇద్దరిని హైదరాబాద్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన కారును వదిలేసి పరారైన వ్యక్తిని కోదాడకు చెందిన నాగులు మీరా గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా దూదిగామా సైదమ్మ ఫౌండేషన్

### రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ కుటుంబానికి దూదిగామ సైదమ్మ ఫౌండేషన్ నగదు అందజేసి ఉదారత చాటుకుంది. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన మేరీ



అంజయ్య కుమార్తె పద్మ కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఆమె కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు దూదిగామ స్వామి, సత్తి శనివారం గ్రామంలోని ఆమె నివాసానికి వెళ్లి రూ.10వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం, విద్య, వైద్యం మరియు ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలనే లక్ష్యంతో ఈ ఫౌండేషన్ స్థాపించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాల శిరీష, మునుగోటి సత్తయ్య, నర్ర శ్రీకాంత్ రెడ్డి, బెల్లి తిరుమలేష్, జాల ప్రకాష్, మేడి హరికృష్ణ, దూదిగామ ప్రభాకర్, సిరిపంగి మధు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న రేగట్టే

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 21** నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా నార్కట్‌పల్లికి చెందిన ఎస్.కె. జానీ నివాసంలో ఆయన ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రేగట్టే వారి కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు, వారితో కలిసి సరదాగా కాసేపు గడిపారు. రంజాన్ పర్వదినం సౌభ్రాతృత్వం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ, శాంతి, పరస్పర గౌరవం పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, వడ్డేపల్లి నాగరాజు, చిట్యాల రవిచంద్ర, వార్డ్ సభ్యుడు జనార్ధన్, పంజాల రామలింగం, మంద రవి తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువలు ఉన్నా ,మురుగు మాత్రం కదలదు

**దుర్గంధం తో ఇబ్బంది పడుతున్న ప్రజలు**





.మోత్కూరు, మార్చి 21 ప్రభాతవార్త: మోత్కూర్ మున్సిపాలిటీలోని అంగడి బజార్ ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న బజారు ప్రాంతంలో మురుగు నీరు సజావుగా వెళ్లడం లేదు. ఇటీవల మురుగు నీరు సమస్య పరిష్కారానికి కాలువలు నిర్మించినప్పటికీ, వాటి ద్వారా మురుగు నీరు సజావుగా ప్రవహించకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువలు నిర్మించినప్పటి నుండి మోరీల్లోనే మురుగునీరు నిల్వ నిలుస్తుంది. దాంతో పరిసరాల్లో దుర్వాసన వ్యాపిస్తోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణంలో లోపాలు, సరైన స్థాయిలో నీరు ప్రవహించేలా మోరీల ఏర్పాట్లు చేయకపోవడం ఇందుకు ప్రధాన కారణమని వారు ఆరోపిస్తున్నారు.ఇదిలా ఉండగా, కాలనీవాసుల అవసరాల కోసం ఈ ప్రాంతంలో బోరు మోటార్, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. ట్యాంక్ పరిసరాల్లో కూడా నీరు చేరి మురుగునీరు గుంట ఏర్పడింది.దీని వల్ల దోమలు పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాలువల నిర్మాణ సమయంలోనే సమస్యలను గుర్తించి సూచనలు చేసినప్పటికీ, కాంట్రాక్టర్ వాటిని పట్టించుకోలేదని, అధికారులు కూడా తగిన పర్యవేక్షణ చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, మోరీల్లో పేరుకుపోయిన మురుగు నీటిని తొలగించి, నీరు సజావుగా వెళ్లేలా శాశ్వత పరిష్కారం కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.ఇదే విషయమై మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్ వివరణ కోరగా పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు.

# యాదాద్రి జిల్లా కాంగ్రెస్‌కు కొత్త జోష్

**డీసీసీ ప్రమాణ స్వీకారంతో శక్తి ప్రదర్శనకు సన్నాహాలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం భువనగిరి పట్టణంలోని పాత వివేరా హోటల్‌లో ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం జిల్లా రాజకీయాల్లో ప్రత్యేక ఆకర్షణగా మారింది.కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానుండగా, వారి సమక్షంలో నూతనంగా నియమితులైన డీసీసీ కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చేలా పార్టీ నాయకత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండల స్థాయి నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులకు ఆహ్వానాలు పంపించారు. కార్యక్రమ ప్రాంగణంలో విస్తృతంగా కుర్చీలు, బ్యానర్లు, పార్టీ జెండాలతో అలంకరణలు చేపట్టారు.ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని పునర్వ్యవస్థీకరించి మరింత బలోపేతం చేసే దిశగా ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమం కీలకమని తెలిపారు. కొత్తగా నియమితులైన నాయకులు ప్రజలకు చేరువై పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నేతలు, యువజన నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. పార్టీ అంతర్గత ఐక్యతను ప్రదర్శించడంతో పాటు రాబోయే ఎన్నికల దిశగా శక్తి ప్రదర్శనగా ఈ సభను మార్చాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది.కార్యక్రమం అనంతరం ముఖ్య నాయకుల ప్రసంగాలు ఉండనున్నాయి. రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకునే వ్యూహాలపై కూడా ఈ సభలో దిశానిర్దేశం జరిగే అవకాశముంది.

# కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాములలోనే రైతాంగానికి సాగునీరు అందుతుంది

**..భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**



**వలిగొండ మార్చి 21 ప్రభాత వార్త :** కాంగ్రెస్ ప్రభుత్వాల ఆయాములలోనే రైతాంగానికి సాగునీరు అందించే కార్యక్రమాలు జరుగుతున్నాయని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పైల్వాన్ పురంలో గల పునాది గాని చెరువును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాల ఆయాములోనే 30 ఏళ్ల నాటికల సహకారమయిందని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 40 కోట్ల రూపాయలతో బునాదిగాని కాలువ నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా భువనగిరి నియోజకవర్గం తో పాటు ఆలేరు, తుంగతుర్తి నియోజకవర్గాలకు మీరు అందుతుందని అన్నారు. కేవలం పునాది గాని కాల్వ కోసం ఈ ప్రభుత్వం 285 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తద్వారా ఆలేరు తుంగతుర్తి నియోజకవర్గం సస్యశ్యామలం కాబోతున్నాయని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా బస్వాపురం రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాల ద్వారా పునాది గాని చెరువు నుండి దిగువ ప్రాంతాలకు నీరు ప్రవహిస్తుండడం ఏళ్లనాటి కల నెరవేరింది అన్నట్టు సంతోషంగా ఉందన్నారు. తిమ్మాపురం భూనిర్వాసితులకు ఈ ప్రభుత్వం 30 కోట్ల నిధులు అందించిందని ఇంకా 50 కోట్ల రూపాయలు నిధులు అందించి వారికి పునరావాసం కల్పించి రైతాంగానికి సాగునీరు అందించే బాధ్యత ప్రభుత్వం దేనిని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పైల్వాన్ పురం సర్పంచ్ బద్దం కరుణశ్రీ, రెడ్ల రేపాక సర్పంచ్ దేశపోయిన బాలస్వామి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, జంగారెడ్డి, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మహాలక్ష్మి యాగ నిర్వహణకు భూమి పూజ

**శ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో ఆరు రోజుల పాటు పూజలు**

**మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త**





యాగ



ఈనెల 27 నుండి ఏప్రిల్ 1వరకు మిర్యాలగూడలో నిర్వహించనున్న శ్రీ మహాలక్ష్మి మయాగ నిర్వహణకి శనివారం శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. యాగం విజయవంతం కోరుతూ అనంత విభూషిత శ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో టీ కే శ్రీనివాసన్ ఆచార్యుల బృందం స్థలశుద్ధి, ప్రవేశ బలి, వాస్తు హోమ ఆరాధన పూజలు నిర్వహించారు. యాగ పూజలో భాగంగా ఏప్రిల్ 1న జరిగే అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి పసుపు దంచే కార్యక్రమంలో వందలాది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై లక్ష్మీ నారాయణుల అనుగ్రహం పొందాలని స్వామీజీ కోరారు. కార్యక్రమంలో యాగ కమిటీ సభ్యులు బండారు కుశలయ్య, కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్, గందె రా ము,మాదవి, ప్రసాద్, రవి, పురుషోత్తం రెడ్డి, రాఘవ చార్యులు, నాగేందర్, బండారు ప్రసాద్, గూడూరు శ్రీనివాసరావు, గుండా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**నల్లగొండ మార్చి 21, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో ముందుకెళ్లాలని పురుషులతో సమానంగా ఎదగాలని నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ పట్టణంలో జరిగిన ఐవీఎఫ్ మహిళా దినోత్సవంలో ప్రజా ప్రతినిధులకు సన్మాన ఉత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వ్యాపార పరంగా ఎదగాలన్నారు. మహిళలకు ఓర్పు సహనం ఎక్కువ అని కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి కుటుంబాన్ని అభివృద్ధిలోకి తీసుకువస్తుందన్నారు. మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మహిళలను గౌరవించడం వారిని సన్మానించడం మంచి సంప్రదాయమన్నారు. మహిళలు లేని సమాజం లేదని మహిళలు గౌరవించినచోట శుభాలు కలుగుతాయని అన్నారు. ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీను మాట్లాడుతూ.. ఐవీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని ఎంబిబిఎస్, ఐఎఎస్ ఐపీఎస్ చదువుకునే ఆర్యవైశ్య పేద విద్యార్థులకు లక్ష రూపాయలు చొప్పున సాయం అందించామని చెప్పారు. ఐవిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను నూతన ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులను సన్మానించి వారిని గౌరవించడం ఐవిఎఫ్ సంప్రదాయమన్నారు. సభ్యత్వ సేకరణ ముమ్మరంగా సాగుతుందని ఐవిఎఫ్ బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా 16 కోట్ల మంది ఆర్యవైశ్యులు ఉన్నారని అందులో నాలుగు కోట్ల మందికి ఐవీఎఫ్ సభ్యత్వం ఇవ్వనున్నామన్నామని, ఆర్యవైశ్య పేద ప్రజల కోసం పనిచేస్తున్నామన్నారు. ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాల భద్రాద్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్ కోటగిరి దైవాధ్యానం నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమిరిశెట్టి రమ, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత, నల్లగొండ 48 వ వార్డు డివిజన్ కార్పొరేటర్ యామ కవిత దయాకర్, ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం శ్రీనివాసు, సౌత్ సెంట్రల్ ఇన్చార్జి ఉప్పల స్వప్న, చందా భాగ్యలక్ష్మి, ఐవీఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ లెంకలపల్లి మంజుల, కోశాధికారి నళిని, ఐవిఎఫ్ నాయకులు తాళ్లపల్లి రాము, పారేపల్లి శ్రీనివాస్, నాల వెంకటేశ్వర్లు, బుక్కా వెంకయ్య, మేడం విశ్వప్రసాద్, వందనపు జ్యోతి, వీరెల్లి సతీష్, కోటగిరి రామకృష్ణ, కర్నాటి నగేష్, డాక్టర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# హడావుడి నిర్మాణం.... ఆగమాగం నీటి విడుదల....

## రెండు శాఖల సమన్వయ లోపంతో కష్టాలు నష్టాలు...

రాజాపేట మార్చి 21 ప్రభాతవా

హడావుడిగా బ్రిడ్జి నిర్మాణం తో పాటు ఆగమాగంగా నీటి విడుదల చేయడంతో కష్టాలు నష్టాలు తలెత్తాయి. రెండు శాఖల అధికారుల సమన్వయ లోపం ప్రధాన కారణంగా





కనిపిస్తోంది. రాజపేట మండలంలో రాజాపేట నుండి యాదగిరిగుట్టకు వెళ్లే మార్గంలో కల్వపల్లి పొట్టిమర్రి మధ్యల ఉన్న గాజువేను బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం యోచించి ఆరు కోట్ల రూపాయల నిడదలో నిధులు విడుదల చేసింది. దశాబ్ద కాలానికి పైగా పెండింగ్లో ఉన్న ఇట్టి నిర్మాణం ఇటీవల హడావిడిగా అధికారులు చేపట్టారు. నిర్మాణం చేపట్టి పది రోజుల్లోనే నీటి విడుదల చేయడం నిర్మించిన తాత్కాలిక రోడ్డు తెగిపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది.

ఆరు కోట్ల రూపాయల తో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులు పంపిన ప్రతిపాదనకు నిధులు మంజూరి కాగా నీటి పారుదల శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా విన్నవించుకుంటూ నీటి విడుదల చేయొద్దని కోరారు. అయినప్పటికీ రెండుసార్లు విన్నవించుకున్న లేఖలను బేఖాతరు చేసిన నీటిపారుదల శాఖ వారు హడావుడిగా నీటి విడుదల చేశారు. దీంతో శుక్రవారం అర్ధరాత్రి తాత్కరేఖంగా వేసిన మట్టి రోడ్డు తెగిపోవడంతో పాటు వేసిన పైపులు కూడా ఫలితం లేకుండా పోయాయి. రాజపేట మండల కేంద్రానికి 95 ఇదే రోడ్డుపై వాహనాలు వస్తూ పోతుంటాయి. ఇంత ప్రాముఖ్యత గల రోడ్డు ఇద్దరు అధికారుల నిర్లక్ష్య సమన్వయ లోపం కారణంగా వాహన చోదకులకు ఇబ్బందికరంగా మారింది. ఈ విషయంపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కోతకు గురైన రోడ్డు... రాకపోకలకు అంతరాయం : రాజపేట యాదగిరిగుట్ట ప్రధాన రోడ్డు మీద ఉన్న పొట్టిమర్రి వాగు లో నీరు వస్తుండడంతో రోడ్డు కోతకు గురై రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. పొట్టిమర్రి వాగు తాత్కాలిక రోడ్డు కోతకు గురై పైపుల మీద పోసిన మట్టి కొట్టుకుపోయి శనివారం తెగినది. రోడ్డు మూసి వేసినట్లు పోలీసులు సూచించారు. ఈ మార్గం పనులు పునరుద్ధరణ చేసే వరకు వాహనదారులు ఈ మార్గంలో రావద్దని గమనించాలని ఎస్సై లింగారెడ్డి కోరారు. మల్లన్న సాగర్ నుంచి తుంగతుర్తి నియోజకవర్గానికి సాగునీరు అందించడానికి



నీటిని ఇటీవల విడుదల చేశారు. అయితే పొట్టిమర్రి వాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ఇటీవలనే మొదలుపెట్టడం ప్రస్తుతం నీరు రావడంతో వేసిన పైపుల మీద నుంచి నీరు ప్రవహించడంతో వాహనదారులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. వాహనదారులు రఘునాధపురం మీదుగా, లేదా బేగంపేట మీదుగా రాజపేటకు చేరుకోవాలని పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి దారి మళ్లిస్తున్నారు. ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు

# గొల్ల,కురుమలకు నగదు బదిలీ హామీలు అమలు చేయాలి

యాదగిరిగుట్ట,మార్చి 21 (ప్రభాతవార్త ) :

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లోనే బిసి సంక్షేమానికి యేటా బడ్జెటులో ..25 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని, అలాగే ప్రతి గొల్ల కురుమ కుటుంబానికి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయాలని గొల్ల, కురుమ పెంపకం సంఘము జిల్లా మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయ నగొర్రెల మేకల పెంపకందారుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యను జీఎంపీస్ జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు కోరారు. శనివారం గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను యాదగిరిగుట్ట లోని ఆయన స్వగృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే బిసి సంక్షేమానికి యేటా బడ్జెటులో 25 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని,ప్రతి గొల్ల కురుమ కుటుంబానికి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ



చేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెల పెంపకందారుల ప్రధాన సమస్యలైన నగదు బదిలీ,గొర్రెల భీమా,గొర్రెల కాపరులకు ..10లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా, 50సం. లకు ..5000 పింఛన్లు,సొసైటీలకు కొత్త జిల్లాల ప్రాతిపదికన యూనియన్లు ఏర్పాటు మొదలైన వృత్తి సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యేలు మాట్లాడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 25 నెలలు దాటినా ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెటులో నిధులు కేటాయించడం లేదన్నారు. గొర్రెల పెంపకం దారుల సంక్షేమాన్ని పట్టించు కోవడంలేదని, గత ప్రభుత్వం అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకాన్ని అవినీతి సాకుతో నిలిపివేసిందని విమర్శిం చారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య శాఖకు కలిపి 202425లో 1980 కోట్లు, 20252026లో 1674 కోట్లు, 202627 బడ్జెట్లో 1529 కోట్లు వరుసగా ప్రభుత్వం మూడు బడ్జెటులలో కేటాయింపులు తగ్గిస్తున్నారని వివరించారు. రోగాలు, కుక్కల దాడులు ప్రమాదాలలో చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం ఇవ్వాలని, జీవాలకు సబ్సిడీ ద్వారా గడ్డి విత్తనాలు, దాణా పంపిణీ చేయాలని, పశు వైద్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ప్రతి గ్రామంలో సామూహిక గొర్రెల షెడ్లు, నీటి తొట్లు నిర్మించాల న్నారు. గొర్రెల కాపర్లపై అటవీ అధికారుల వేధింపులు అరికట్టాలని కోరారు. ప్రమాదాలలో చనిపోతున్న గొర్రెల కాపరులకు ..10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శులు కొండే శ్రీశైలం, ఎల్లంల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు నారి వెంకటేష్, మన్నెబోయిన రాజ లింగం, పాక జహంగీర్, కడెం బీరప్ప, జోగు శ్రీనివాస్, ఎర్రోళ్ల ఉపేందర్, లెంకల యాదయ్య, మేడబోయిన యాదగిరి, బీమగోని జంగయ్య, మన్నెబోయిన మల్లయ్య, అవిశెట్టి పాండు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు..

రాజాపేట, మార్చి 21 ప్రభాతవార్త

రాజాపేట మండలంలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. 41 రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు ఉన్న ముస్లిం సోదరులు శనివారం ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు వస్త్ర ధన సాయం చేశారు. ఈద్గా వద్దకు చేరుకున్న పలువురు నాయకులు స్వచ్ఛంద సంస్థల వారు ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులతో ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు చెప్పారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్ రాజపేట సర్పంచి కోయ మధు, తదితరులు పండుగ శుభాకాంక్షలు చెప్పిన వారిలో ఉన్నారు.

# ఆలయ నిర్మాణ కమిటి ఏర్పాటు



రాజాపేట మార్చి 21 ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో పద్మశాలి సంఘం ఆవరణంలో శనివారం మార్కండేయ స్వామి ఆలయ కమిటీ పద్మశాలి కుల బంధువుల సమక్షంలో ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు:కటకం నారాయణ, రాచకొండ స్వామి ,బోగ లక్ష్మీనారాయణ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ ,గుర్రం సిద్దిరాములు ,బొద్దుల వెంకటేశం ,బోగ వెంకటయ్య ,బింగి అశోక్ .గౌరవ అధ్యక్షులు:బింగి బాలరాజు . మార్కండేయ స్వామి కమిటీ అధ్యక్షులు:కటకం వెంకటేశం .ఉపాధ్యక్షులు:నల్ల అశోక్ . ఉపాధ్యక్షులు:బల్ల నరహరి .ప్రధాన కార్యదర్శి:బల్ల యాదేష్ కోశాధికారి:బింగి రమేష్ కార్యదర్శి:వల్లకాటి బాబురావు .కార్యవర్గ సభ్యులు:సీత రామ కృష్ణ ,బల్ల హరీష్ ,పొట్టబత్తిని మల్లికార్జున్ ,రేగొండ వెంకటేశం ,ఆడెపు భాస్కర్ ,గుజ్జ రామచంద్రం ,బల్ల మురళి గంజి పాండు ,యెంగల్దదాస్ వెంకటేశం ,భోగ రాజు ,కటకం గణేష్ .ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



ఆలేరు, మార్చి 21 (ప్రభాతవార్త):

ఆలేరు పట్టణంలో నిర్వహించిన రంజాన్ పర్వదిన వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అన్ని మతాల ప్రజలు కలిసి శాంతి, సామరస్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్ లు జుకంటి సంపత్, మల్లెల సరిత శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, డీసీసీ ప్రధానకార్యదర్శి జైన్, విజయ్, వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి మహేష్, కుళ్ళ సిద్దులు, ఉట్కూరి సురేష్, పర్రె రమేష్, కర్రే అజయ్, ఆలేటి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ వేడుకలు



మోటకొండూర్, మార్చి 21, ప్రభాతవార్త:

మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ వేడుకలు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా భక్తి శ్రద్ధలతో శనివారం ముస్లిం సోదరులు ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నమాజ్ చేసి ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి మత సామరస్యాన్ని చాటారు. కొత్త వస్త్రాలు ధరించి, ప్రత్యేక ప్రార్థనల తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి ముస్లిం సోదరులు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ , అఫ్జల్, శానుర్ పాషా, ఎండి బురాన్, మంజూర్, మునీర్, చాంద్ పాషా, జాంగిర్, మహమ్మద్ వలి, మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ముస్లిం సోదరులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

